



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 26 డిసెంబర్ 2025 పేజీలు 11


# అసలు ఈ భూములు ఎవరివి...?

- దేవరాయంజాల్ రాములవారి 1521 ఎకరాల భూములపై నీలినీడలు
- హైకోర్టులో ప్రభుత్వం స్పష్టీకరణ
- ఆలయ భూములేనని నమోదు
- కోర్టు వివాదం మధ్య అక్రమ గోదాంలు
- ఫిర్యాదులకూ స్పందించని అధికారులు





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్, 25):** నిజాం కాలం నాటి నుంచి నేటి వరకు నిగ్గు తేలని భూవివాదంగా కొనసాగుతున్న దేవరాయంజాల్ శ్రీ సీతారామస్వామి ఆలయ భూముల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా శామీర్‌పేట మండలం దేవరాయంజాల్ గ్రామంలో ఉన్న 1521.13 ఎకరాల భూములు శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానానికే చెందినవని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు స్పష్టంగా తెలియజేసింది. ఈ అంశాన్ని ఇటీవల హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ రికార్డుల్లో నమోదు చేశారు.

**నిజాం కాలం నాటి పహాణీలు:**

1925 26 పహాణి ప్రకారం దేవరాయంజాల్ గ్రామంలోని 1521 ఎకరాల భూమి శ్రీ సీతారామస్వామి పేరుపై నమోదై ఉంది. వంశోద్ధారకులు లేని ఓ రైతు ఈ భూమిని

మిగతా 2లో



## ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకాలు

### తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 25):** ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకాలు అని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని మెథడిస్ట్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏసుక్రీస్తు పుట్టింది డిసెంబర్ నెలలోనే, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పుట్టింది కూడా డిసెంబర్ నెలలోనే అని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన చారిత్రక తీర్పుతో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది కూడా డిసెంబర్ నెలలోనే అని అన్నారు. శాసన వ్యవస్థలో అత్యున్నతమైన స్పీకర్ పదవి బాధ్యతలు నేను స్వీకరించింది కూడా డిసెంబర్ నెలలోనే అని అన్నారు. ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకాలు అని ద్వేషించే వారిని కూడా ప్రేమించాలని ఏసుక్రీస్తు బైబిల్ శాంతి సందేశం ద్వారా మానవాళికి తెలిపారు. భారతదేశం భిన్న మతాల, కులాల సమూహంమన ఆచారాలను గౌరవిస్తూ, ఇతరుల ఆచారాలను కూడా గౌరవించడం మానవత్వం. అందరం కలిసి మెలిసి జీవించాలి, ఒకరి కష్ట సుఖాలలో మరొకరు పాలుపంచుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవ మిషనరీలు వందల సంవత్సరాలుగా విద్యను, వైద్యాన్ని సేవా భావంతో అందిస్తున్నాయి. క్రిస్టియన్ కాన్వెంట్

మిగతా 2లో

## ఆన్‌లైన్ బెట్టింగ్‌తో యువకుడు బలి

- డబ్బులు పోగొట్టుకొని తల్లిదండ్రులు మందలిస్తారని ఆత్మహత్య
- శోకసముద్రంలో తల్లిదండ్రులు, బంధువులు
- యువత ఆన్లైన్ గేమ్ లకు దూరంగా ఉండాలి: సిఐ సీతారాం



**కందుకూరు, మేజర్ న్యూస్( డిసెంబర్ 25):** ఆన్లైన్ గేమ్ లో మోసపోయి యువకుడు బలైన సంఘటన కందుకూరు మండలంలో చోటుచేసుకుంది. మృతుని సోదరుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు సీఐ కే సీతారాం తెలిపిన విరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం, దెబ్బడగూడ గ్రామానికి చెందిన వస్పరి విక్రమ్ (20) డిగ్రీ చదువుతున్నాడు. విక్రమ్ తన ఇంటి నుంచి లక్ష రూపాయలు తీసుకొని ఫన్ ఇన్ ఎక్స్ఛేంజ్ అనే ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లో పెట్టుబడి పెట్టగా బెట్టింగ్ లో మొత్తం డబ్బు కోల్పోయాడు. డబ్బు నష్టం జరిగిన విషయం తల్లిదండ్రులు

మిగతా 2లో

## పాత బ్రాహ్మణపల్లిలో ఘనంగా ఏసుక్రీస్తు పుట్టినరోజు వేడుకలు

### అగ్నిజ్వాల మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే కసిరెడ్డి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్, టిపిసిసి కార్యదర్శిలు



**మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 25):** మాడ్గుల మండలం పాత బ్రాహ్మణపల్లిలో అగ్నిజ్వాల మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో క్రిసమస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెల్ల యాదయ్యగౌడ్, వార్డుసభ్యులు సిరగోని జంగయ్యయాదవ్ తదితరులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మిగతా 2లో

# అసలు ఈ భూములు ఎవరివి...?

**మొదటిపేజీ తరువాయి...**

ఆలయానికి విరాళంగా రాసి ఇచ్చినట్టు రికార్డులు సూచిస్తున్నాయి. 1925 నుంచి 1933 వరకు పహాణీల్లో దేవుడి పేరే కొనసాగింది.

**1934లో మారిన రికార్డులు:**

అయితే 1934?35 నాటికి అకస్మాత్తుగా కొందరు రైతుల పేర్లు రికార్డుల్లో దర్శనమివ్వడం అప్పటి నుంచే అనేక అనుమానాలకు తావిస్తోంది. దేవుడి పేరుపై ఉన్న భూములు ఇలా ఎలా మారాయన్న ప్రశ్న నేటికీ జవాబు లేనిదిగానే ఉంది.

**హైకోర్టు పరిధిలో వివాదం:**

సర్వే నంబర్లు 688 నుంచి 712, 716లలో ఉన్న ఆలయ భూములను సీసీఎల్ఏ నిషేధిత జాబితాలో చేర్చుతూ 2014లో జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ 300కు పైగా పిటిషన్లు హైకోర్టులో దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా ప్రభుత్వ న్యాయవాది కే. మురళీధర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, తామే భూ యజమానులమని చెప్పుకుంటున్న పిటిషనర్లు తమ వాదనలకు తగిన ఆధారాలు చూపడం లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పిటిషనర్ల వాదనలు వినేందుకు తదుపరి విచారణకు కేసును వాయిదా వేస్తూ, పిటిషన్లు కొనసాగుతాయని కోర్టు తెలిపింది.

**2021లో ప్రత్యేక సర్వే:**

ఈ భూములపై 2021లో నలుగురు ఐఏఎస్ అధికారులతో ప్రత్యేక సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. అయినప్పటికీ భూములపై తుది నిర్ణయం వెలువడేలోపు క్షేత్రస్థాయిలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**విచారణలోనే అక్రమ నిర్మాణాలు:**

కోర్టు వివాదం కొనసాగుతున్నప్పటికీ దేవరాయంజాల్ పరిధిలో అనుమతులు లేకుండా భారీ గోదాంలు, ఇతర అక్రమ కట్టడాలు ఇబ్బడి ముబ్బడిగా వెలుస్తున్నాయి. ప్రభుత్వ భూములా? దేవాదాయ భూములా? అన్న విషయం తేలకముందే నిర్మాణాలు జరగడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ఇంటి నంబర్లు ఎలా



ఇచ్చారు?: మరింత ఆందోళన కలిగించే అంశంగా, వివాదంలో ఉన్న కొన్ని స్థలాలకు తూముకుంట మున్సిపల్ అధికారులు ఇంటి నంబర్లు కూడా కేటాయించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇది నిబంధనలకు విరుద్ధమని వారు చెబుతున్నారు.

**సర్వే నెం. 708పై తాజా ఫిర్యాదు:**

ఇటీవల దేవరాయంజాల్ గ్రామం, సర్వే నెంబర్ 708లో ఉన్న దేవాదాయ (ఎండోమెంట్) భూమిలో అక్రమంగా వాణిజ్య గోదాం నిర్మాణం జరుగుతోందంటూ జిల్లా అదనపు కలెక్టర్‌కు స్థానికులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ భూమి మత, ధార్మిక ప్రయోజనాల కోసం కేటాయించిన దేవాదాయ భూమిగా రెవెన్యూ రికార్డుల్లో ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**నోటీసులు సీజ్ చేసి మౌనం:**

అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ పట్టణ ప్రణాళిక అధికారులు తొలుత నోటీసులు జారీ చేసి, కొంతకాలం సీజ్ చేసినప్పటికీ, ఆ తరువాత చూసిచూడనట్లుగా సైలెంట్‌గా ఉండి అక్రమ నిర్మాణాలను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు మున్సిపల్ వాసుల నుంచి వెల్లువెత్తుతున్నాయి.

**చర్యలు తీసుకోవాలని డిమాండ్:**

భూములు ఆలయానికేనని హైకోర్టులో ప్రభుత్వం స్పష్టం చేసిన నేపథ్యంలో అయినా, అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. భూమి స్వభావాన్ని రెవెన్యూ, దేవాదాయ శాఖలతో ధృవీకరించి, నిర్మాణాలను పూర్తిగా నిలిపివేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**అధికారుల చర్యల కొరకు... ప్రజల ఎదురుచూపు..!:**

దేవరాయంజాల్ శ్రీ సీతారామస్వామి ఆలయానికి సంబంధించిన భూములపై కొనసాగుతున్న ఈ వివాదం ఎలాంటి తీరానికి చేరుతుందో వేచి చూడాల్సిందే. అయితే హైకోర్టులో ప్రభుత్వం చేసిన స్పష్టీకరణ నేపథ్యంలో అయినా జిల్లా కలెక్టర్, మున్సిపల్, రెవెన్యూ, దేవాదాయ,హెచ్ఎండిఏ శాఖ లు సమన్వయంతో స్పందించి, దేవాదాయ భూముల పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్‌తోంయువకుడు బలి

**మొదటిపేజీ తరువాయి...**

ప్రశ్నిస్తారా అన్న భయంతో బుధవారం సాయంత్రం సుమారు 7:30 గంటలకు తన వ్యవసాయ పొలాలకు వెళ్లి పోరా ఫోర్స్ అని హెర్బిసైడ్ ను సేవించాడు. మృతుని సోదరుడు శ్రీకాంత్ కు అనుమానం కలిగి పొలానికి వెళ్ళగా విక్రమ్ అచేతన స్థితిలో నేలపై ఉండడం చూసి ఆందోళనతో వెంటనే చికిత్స నిమిత్తం యశోద ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున విక్రమ్ మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఆన్లైన్ బెట్టింగ్ తో డబ్బు నష్టం కారణంగా వచ్చిన మానసిక ఒత్తిడే విక్రమ్ మరణానికి కారణమని ఫిర్యాదు దారుడు పేర్కొనగా ఈ ఘటనలో ఎవరి పైన అనుమానం లేదని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**బెట్టింగ్ యాప్ లపై యువత దృష్టి మళ్లించవద్దు సీఐ కె సీతారాం:**

యువత తొందరగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఆన్లైన్ బెట్టింగ్ యాపులపై ఆసక్తి చూపిస్తూ నష్టాలు రావడంతో మోసపోయామని భావించి మానసిక మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని సిఐ అన్నారు. యువత తక్షణ లాభాల ఆశ చూపుతూ ఆకర్షించే ఇట్టి యాప్ లు ఆర్థిక నష్టాలు మానసిక ఒత్తిడి వ్యసనంగా మారడంతో తీవ్రమైన పరిణామాలకు దారితీస్తున్నాయని అన్నారు. తల్లిదండ్రులు, సంరక్షకులు, విద్యాసంస్థలు యువత కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ ఆన్లైన్ బెట్టింగ్ వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించాలని సూచించారు. యువత ఆన్లైన్ బెట్టింగ్ ద్వారా జూద కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఏదైనా ఆర్థిక లేదా మానసిక సమస్య ఎదురైతే కుటుంబ సభ్యులు స్నేహితులు సంబంధిత అధికారులను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. చట్టవిరుద్ధమైన ఆన్లైన్ బెట్టింగ్ కార్యకలాపాలపై సమాచారం ఉన్నవారు పోలీసులకు తెలియజేసి సమాజంలో అవగాహన పెంచేందుకు సహకరించాలని వారు కోరారు.

# ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకాలు

**మొదటిపేజీ తరువాయి...**



స్కూళ్లలో టీచర్లు విద్యార్థులను తమ స్వంత పిల్లలుగా ప్రేమిస్తారని తెలిపారు. అక్కడ చదివిన విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగను అధికారికంగా జరుపుతున్నది. తెలంగాణ ప్రభుత్వం క్రిస్టియన్ సోదరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. క్రిస్మస్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి చర్చి అభివృద్ధికి ముప్పై వేల రూపాయల నిధులను మంజూరు చేసింది. వికారాబాద్ మెథడిస్ట్ చర్చి నిర్మాణం, ప్రహరీ గోడ మరియు ఇతర నిర్మాణాలలో మొదటి నుండి నా సహకారం ఉన్నదని తెలిపారు. అదేవిధంగా బిటి రోడ్డు నుంచి చర్చి వరకు రోడ్డు నిర్మాణానికి నిధులను మంజూరు చేశానని తెలిపారు. క్రిస్మస్ పండగ సందర్భంగా అందరూ సంతోషంగా ఒకరినొకరు గౌరవించుకుంటూ పండగ జరుపుకోవాలని కోరుకుంటూ మరోసారి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు..

# పాత బ్రాహ్మణపల్లిలో ఘనంగా ఏసుక్రీస్తు పుట్టినరోజు వేడుకలు



**మొదటిపేజీ తరువాయి...**

ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్‌చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రిస్‌మస్ వేడుకల నిర్వాహకులు అగ్నిజ్వాల సాల్మన్‌రాజు, సత్యకృపల ఆధ్వర్యంలో వారిని శాలువాలతో సత్కరించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోరుకోరు తిరుపతయ్య, వార్డుసభ్యులు హాజరై క్రైస్తవులకు క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేడుకల నిర్వాహకులు వారిని శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర క్యాలెండర్, జ్ఞాపికలను అందజేశారు. అంతకుముందు చిన్నారులు, మహిళలు ప్రత్యేక ప్రార్థనలతో పాటు ఆటపాటలతో సందడిగా క్రిస్మస్ పర్వదినాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జోఫీ, పాత బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతి ఉపసర్పంచ్ , వార్డుసభ్యులు, గ్రామ మహిళలు, చిన్నారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గ్రామంలో పారిశుద్ధ్య నివారణకు చర్యలు : సర్పంచ్ మల్లేష్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)ః గ్రామంలో నెలకొని ఉన్న పారిశుద్ధ్య నివారణకు చర్యలు చేపడతామని ఇప్పయిపల్లి సర్పంచ్ మల్లేష్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పయిపల్లిలో పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి గ్రామస్తులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శంకర్, నర్సింలు తదితరులు ఉన్నారు.

## మల్లారెడ్డి సేవా ట్రస్ట్ సౌజన్యంతోక్రికెట్ టోర్నమెంట్ టోర్నీని ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్ 25)ః క్రీడలపై యువత దృష్టి సారించి ఉన్నత శిఖరాలు అందుకోవాలని మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. గురువారం ఘట్‌కేసర్ లోని గురుకుల్ మైదానంలో మల్లారెడ్డి సేవా ట్రస్ట్ సౌజన్యంతో ఘట్‌కేసర్ ప్రీమియం లీగ్– యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను మల్లారెడ్డి పాల్గొని ప్రారంభించారు. క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, గెలుపోటములు సమానంగా స్వీకరించి ముందుకు సాగాలని మల్లారెడ్డి ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఘటకేసర్ మాజీ ఎంపీపీ బండారు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఇతర మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 25)ః చౌదరిగూడలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ రూబేన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మహిళల గీతాలు ఆలపించగా, చిన్నారులు నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాజీ వార్డు సభ్యుడు మంద స్వామి దాసు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## మోమిన్ పెట్ ప్రార్థన మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



మోమిన్ పేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)ః మోహన్ పేట్ మండల కేంద్రంలోని ప్రార్థన మందిరంలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అరిగే సెడ్రేక్ సుధాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఏసుక్రీస్తు జన్మదిన నిపురస్కరించుకొని ప్రత్యేక వాక్య బోధనలు ప్రార్థనలు నిర్వహించారు ఆయన త్యాగం భక్తులకు వివరించారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు ప్రతి ఒక్కరు దైవ మార్గాన్ని అలవర్చుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువకులు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్ సమర్పణ



కొడంగల్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 25): కొడంగల్ పట్టణంలోని మక్కా మస్జీద్ నుంచి అజ్మీర్ షరీఫ్ దర్గాకు మైనారిటీ నాయకులు ఎస్‌ఎం.గౌసన్ ఆధ్వర్యంలో గురువారం చాదర్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న అజ్మీర్ షరీఫ్ దర్గా 813వ ఉర్సు గందోత్సవం సందర్భంగా చాదర్‌ను సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇసాక్‌పాష, ఎండీ.ఖాసీం, జాహేద్‌హుసేన్, మతీన్‌ఖాన్, షేక్ హబీబ్, ఎండీ.షబ్బీర్, ఎండీ.రహీం, సయ్యద్ వాహేద్‌రజా, ఎండీ.రషీద్ పాల్గొన్నారు.

## అన్నోజిగూడలో ఘనంగా అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలు

★ వాజ్పేయి చిత్రపటానికి ఘన నివాళులు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25) : భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి 101వ జయంతి సందర్భంగా అన్నోజిగూడలో ఘనంగా వేడుకలు జరిగింది. జిహెచ్‌ఎంసి ఎల్బీనగర్ జోన్, పోచారం సర్కిల్ పరిధి సంస్కృతి టౌన్ షిప్ రోడ్ చౌరస్తా వద్ద గురువారం బిజెపి పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గం సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వాజ్ పేయి దేశ భద్రత, ఆర్థిక సంస్కరణల్లో చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆయన ప్రధానిగా చేపట్టిన సంక్షేమ పథకాలు, దేశ భద్రతకు తీసుకున్న చర్యలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసీ మోర్చ ఉపాధ్యక్షుడు గొంగళ్ళ మహేష్ కురుమ, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు గొంగళ్ళ బాలేష్ కురుమ, నాయకులు పత్తెపు పాండు రాజ్, నానావత్ కిషన్ నాయక్, పోచారం మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు గిరి, కనక చారీ, ప్రధాన కార్యదర్శులు కోన మల్లేష్, రీతి వెంకటేష్, కార్యదర్శులు గంజి వంశీ, రవి, వేణు, యాంకర్ల రవి, శ్రీనివాస్ రెడ్డి,' సరిత, నూతన్ మిశ్రా, విజయ, బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ గప్పూర్ పాషా కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

★ పలువురితో కలిసి వారి ఇంటికి వెళ్లిన పైలెట్



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)ః తాండూరు పట్టణంలోని మూర్షద్ దర్గా పెద్దలైన సయ్యద్ గప్పూర్ పాషా కుటుంబాన్ని గురువారం నాడు తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పరామర్శించారు. మూడు రోజుల క్రితం పాషా మృతి చెందిన విషయం తెలిసిందే దింతో రోహిత్ రెడ్డి పలువురు నేతలతో కలిసి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు రోహిత్ రెడ్డి వెంట బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేతలు సాయిపూర్ కు చెందిన పట్లోళ్ల నర్సిములు. శ్రీనివాస్ చారి. ముస్లిం పెద్దలు. తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలు



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)ః భారత మాజీ ప్రధానమంత్రి, అజాతశత్రువు, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ గుండ్లపోచంపల్లి డివిజన్ అధ్యక్షురాలు కావేరి శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుండ్లపోచంపల్లి డివిజన్ కార్యాలయం వద్ద వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బీజేపీ నాయకుడు పి. విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ,.. అటల్ జీ భారత రాజకీయాల్లో ధృవతారగా నిలిచారని అన్నారు. దేశం కోసం జీవించి, దేశం కోసం ఆలోచించిన మహనీయుడిగా వాజ్‌పేయిని కొనియాడారు. ఆయన హయాంలో జరిగిన పోఖ్రాన్ అణు పరీక్షలు, స్వర్ణ చతుర్భుజి రహదారి నిర్మాణం, గ్రామీణ రహదారుల అభివృద్ధి వంటి నిర్ణయాలు దేశ అభివృద్ధికి మైలురాళ్లుగా నిలిచాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, అమరం సరస్వతి, డివిజన్ ప్రధాన కార్యదర్శులు జైతులా కృష్ణ, చింతలపూడి రామారావు, బీజేపీ నాయకులు మాలిగే అశోక్, చెంచల సురేష్, మహేష్, సుంకు నవీన్, బట్టికడి నవనీత, యాదగిరి, అభిలాష్, శాంతన్ రెడ్డి, సుహాసిని, ఆంజనేయులు, విమాలేష్ పాండే, శ్రవణ్, భారత్, శివ, శ్రీనివాస్ గౌడ్, భాను పాల్గొన్నారు.

## సాటి మనిషి పట్ల ప్రేమ, దయ కలిగి ఉందాం

★ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్




వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)ః సాటి మనిషి పట్ల ప్రేమ, దయ కలిగి ఉందామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనల్లో హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రిస్మస్ పండుగ ప్రజలందరికి ఆరోగ్యం, ఆనందం మరియు శాంతిని తీసుకురావాలని అలాగే ప్రజలందరూ సాటి మనిషి పట్ల ప్రేమ, దయ కలిగి ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌ఈడబ్ల్యుఐడిసి మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, జెడపి మాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలు



దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)ః దోమ మండల కేంద్రంలో భారతరత్న, భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి101 జయంతి సందర్భంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోమ గ్రామ బిజెపి నాయకులు గ్రామ యువకులు టంకరి మహేష్, నందేశ్ గౌడ్ ,సంజీవ్ ,శ్రావణ్ , నందీశ్వర్ , హరీశ్వర్ భాస్కర్ , గోపాల్, నరేష్, శ్రీనివాస్ ,శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మూగజీవాల సంరక్షణ కోసం నట్టల నివారణ మందులు వేయించాలి



★ పుట్ట పహాడ్ సర్పంచ్ బోయిని అంజిలయ్య, ఉప సర్పంచ్ లాల్ బహదూర్ శాస్త్రి

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)ః నట్టల నివారణ మందులను గొర్రెలు, మేకలకు తప్పనిసరిగా వేయించాలని పుట్టపహాడ్ సర్పంచ్ బోయిని అంజిలయ్య,ఉప సర్పంచ్ లాల్ బహదూర్ శా అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామంలో మేకలు, గొర్రెలకు నట్టల నివారణలో భాగంగా ఇంజెక్షన్ వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశువుల వైద్యుడు డాక్టర్ సూర్య నారాయణ, రాఘవేందర్, రైతులు గొల్ల వెంకటయ్య, ఎర్ర సాయన్న, పెద్ద మల్లయ్య, భోగారం మాసయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 25) ః అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల మున్సిపాలిటీ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకుడు డా.మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా గురువారం చేవెళ్లలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మాజీ ప్రధాని వాజ్‌పేయిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దేశానికి మూడు సార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టి నిస్వార్థంగా సేవలందించి దేశ ప్రజల మన్ననలు పొందిన మహానాయకుడని కొనియాడారు. అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కుంచం శ్రీనివాస్, పత్తి సత్యనారాయణ, కృష్ణమోహన్, అభి, గణేష్, ఆశోక్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## నిరుపేదల్లో ఆరోగ్య భరోసా నింపుతున్న సుంకిరెడ్డి అభినందనీయులు

- ఉచిత కంటివైద్యంతో వేలాది మంది పేదలకు కంటిచూపు ప్రధానం చేస్తున్న ఐక్యతా ఫౌండేషన్
- ఖరీదైన కంటి శుక్లాల సమస్యలను దూరం చేసేలా సుంకిరెడ్డి సొంత నిధులతో ఉచితంగా ఆపరేషన్లు
- పేదలంతా సుంకిరెడ్డి సేవలను సద్వినియోగం చేసుకోవాలి : టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 25): ఆర్థిక ఇబ్బందుల మూలంగా కంటిచూపు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నిరుపేదల్లో ఆరోగ్య భరోసా నింపుతున్న ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి అభినంధణీయులని మాడ్గుల మాజీ ఎంపిపి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి అన్నారు. మానవ అవయవాల్లో కండ్లు అత్యంత ప్రధానమైనవని, ప్రతి 10మందిలో 8మంది కంటిచూపు సమస్యలతో బాదపడుతున్న నేటి తరుణంలో మారుమూల పేదల సౌకర్యార్థం ఐక్యతా ఫౌండేషన్ ద్వారా ఉచిత కంటివైద్య శిబిరం ఏర్పాటుచేసి, కంటి శుక్లాల సమస్యలతో ఇబ్బంది పడుతున్నవారికి ఉచితంగా దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాతిగాంచిన చెన్నై శంకరా నేత్రాలయవారిచే ఆపరేషన్లు చేయిస్తున్న సుంకిరెడ్డి సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండల కేంద్రంలోని వాసవీ ఫంక్షన్‌హాల్లో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నేత, టాస్క్ సిఓఓసుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శంకరా నేత్రాలయ వారి సహకారంతో ఈనెల 29వరకు నిర్వహించే కంటివైద్య శిబిరాన్ని గురువారం మాడ్గుల సర్పంచ్ ముదెంటి రజితదేవయ్యగౌడ్, ఉపసర్పంచ్ సూధిని శరత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, నాయకులతో కలిసి టిపిసిసి కార్యదర్శి రాంరెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా కంటి శుక్లాల ఆపరేషన్లు చేయించుకున్నవారితో ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాంరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నిరుపేదల ఇబ్బందులు గుర్తించి ఉచిత వైద్య శిబిరాలతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనకు మెగా జాబ్‌మేళా నిర్వహించి వేలాదిమందికి ఉపాధి కల్పించిన సుంకిరెడ్డిని ప్రజలు మరువలేరన్నారు.అంతేగాకుండ ఐక్యతా ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గవ్యాప్తంగా అనేక దేవాలయాల నిర్మాణాలు, శిథిలావస్థకు చేరిన ఆలయాలకు మరమ్మత్తులు పూర్తిచేసి కోట్ల రూపాయల నిధులు ప్రజాప్రయోజనానికి వెచ్చిస్తుండడం ఆనందకరమన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ 5 రోజులుగా నిర్వహించిన ఉచిత కంటివైద్య శిబిరాన్ని 3వేల మంది సందర్శించగా 2029 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి 1350 మందికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, అదేవిధంగా 129మందిని కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈమేరకు గురువారం మొదటగా 29మందికి కంటి శుక్లాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేసినట్లు వివరించారు. ఈ కంటి వైద్య శిబిరం ఈనెల 29వరకు కొనసాగుతున్నందున ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులు గొర్రెల, మేకల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలి :పశువైధ్యులు డాక్టర్ షాహిన్ షేక్



కందుకూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 25):గొర్రెలు, మేకల కాపర్లు నట్టల నివారణ మందులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యులు డాక్టర్ షాహిన్ షేక్ అన్నారు.గురువారం మండ ంలోని పీవీసీ రాచులూరు పరిధిలోని బేగంపేట్ గ్రామంలో నట్టల నివారణ మందులు తాగించే కార్యక్రమాన్ని సర్పంచ్ జాపాల పూజ హరిబాబుతో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 1484 గొర్రెలు,131 మేకలు మందలు అందించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా చేపడుతున్న అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. కార్యక్రమంలో ఏ.రమేష్,నగేష్, శివ, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బీహరీ వాజ్‌పేయి జయంతి



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)ః భారతరత్న మాజీ భారతప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్‌లో డివిజన్‌లోని మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. అంజన్‌కుమార్‌గౌడ్ వాజ్‌పేయి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి వాజ్‌పేయి చేసిన చేవలను కొనియాడారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ప్రజలకు లయన్స్ క్లబ్ సేవలు కొనసాగాలి : సర్పంచ్ సరికొండ పాడు




కందుకూరు, మేజర్ న్యూస్( డిసెంబర్ 25): పేద ప్రజలకు అన్ని వేళలలో కొనసాగాలని సర్పంచ్ సరికొండ పాండు అన్నారు. గురువారం లయన్స్ కల్బ్ ఆధ్వర్యంలో కందుకూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దుప్పట్లు పంపణీ చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 20 సంవత్సరాలుగా కందుకూరు మండలంలో పేద ప్రజలకు కంటి పరీక్షలు, కంటి ఆపరేషన్లు,మెగా వైద్య శిభిరాలు, రక్తదాన శిభారాలు మధుమెహ వ్యాధి నిర్ధారణ శిభిరాలు నిర్వహించి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తుందని తెలిపారు. ఈసందర్భంగా 320 ఏ జిల్లా క్యాబినెట్ కార్యదర్శి తాళ్ల అంజయ్య మాట్లాడుతూ... కందుకూరు మండలంలో తరచు రక్తదాన శిభిరాలు నిర్వహించి ఆపదలో ఉన్నవారి ఆదుకోవాలని సూచించారు. మండల అధ్యక్షులు విఠల్ రెడ్డి మాట్లాడుతూ... యువత సహకరిస్తే మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కోశాధికారి వెంకటేశ్వర్లు గుప్త మాట్లాడుతూ... ఇట్టి కార్యక్రమంలో 31 మందికి దుప్పట్లు దుప్పట్లు పంపిణీ చేశామని తెలిపారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ మెంబర్ గంగాపురం చెన్న కిషన్‌రెడ్డి, ఉపసర్పంచ్ సౌడపు మమత వెంకటేష్ గౌడ్,గ్రామ పెద్దలు గంగ్ర సుధాకర్‌రెడ్డి, నడిపుల్ల ప్రతాప్‌రెడ్డి, వీరారెడ్డి, బొమ్మకూరి ప్రశాంత్, సరికొండ జగన్, సురసాని రాకేష్‌రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు

**4వ వార్డు సభ్యులు శోభ వెంకటేష్ గౌడ్**



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25) : మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో నాకు ఓటు వేసి గెలిపించిన వార్డు ప్రజలకు 4వ వార్డు సభ్యులు పాశం శోభ వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఆమె నోముల గ్రామంలో సూర్య మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ.. 4వ వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయనున్నట్లు తెలిపారు. నాకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిస్వార్ధంగా సేవ చేస్తానన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన టూ విల్లర్ మెకానిక్‌లకు సన్మానం...



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 25):ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా, వార్డు సభ్యులుగా, ఉపసర్పంచులగా ఎన్నికైన టూ విల్లర్ మెకానిక్‌లకు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఆదివారం పట్టణంలోని టూ విల్లర్ మెకానిక్స్ అసోసియేషన్ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వినర్ పినపాక ప్రభాకర్‌రావు హజరై సర్పంచులుగా ఎన్నికైన మెకానిక్ సంఘం సభ్యులకు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా సర్పంచులుగా ఎన్నికైన మెకానిక్‌లు అశోక్‌రెడ్డి, ఉప సర్పంచులు గోవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్, వార్డు మెంబర్‌లు యాదగిరి, మహేష్, విష్ణు, మహేష్, రమేష్‌నాయక్ తదితరులను సంఘం సభ్యులు సత్కరించారు. అనంతరం పినపాక ప్రభాకర్‌రావు మాట్లాడుతూ వాహనాలను రిపేర్ చే సినట్లుగానే గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి గ్రామాల అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం దేశం అబివృద్ధి చెందుతాయని, గ్రామాల అభివృద్ధిలో ముందుండాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజా సేవలో వారి మన్ననలను పొందాలని అన్నారు. వృత్తిరిత్యా మెకానిక్ శ్రామిక వర్గం నుండి పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టూ విల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, కార్యదర్శి భాస్కర్, కోశాధికారి రాజేష్, నాయకులు కుమార్, సత్యం వహీద్, సాయి, మల్లేష్, పాషా పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## అంతారంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 25)ః తాండూరు మండలం లోగురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. తాండూరు మండల పల్లెలోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ డిసెంబర్ 25 చర్చిల్లో ప్ర త్యేక ప్రార్ధనలుకేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి ఏసుక్రీస్తు బోధనలు, ఆరాధనలతో మార్మోగిన చర్చిలుహితబోధ చేసిన ఆయా చర్చిల పాస్టర్లలు పల్లెలోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. తాండూరు మండలంలోని వివిధ గ్రామాలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధన ల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అంతారం చర్చిలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నేతలు చర్చిలకు వెళ్లి కేక్ కట్‌చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని మండల కేంద్రాల లో ని, గ్రామాల్లోని చర్చిల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఏసుక్రీస్తు అనుగ్రహంతోప్రతి ఒక్కరూ సుఖ:సంతోషాల తో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, గ్రామ నూతన సర్పంచులు ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 25): క్రిస్మస్ వేడుకలను కొడంగల్ మండలంలో క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గురువారం కొడంగల్ పట్టణంలోని బేతేలు చర్చ్ తదితర చర్చ్‌ల్లో క్రైస్తవ సోదరులు, సోదరి మణులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్క రించుకొని చర్చ్ పరిసర ప్రాంతమంతా పండగ వాతావరణంతో కళకళలాడింది. చర్చ్‌ల్లో ప్రార్థన గీతాలు ఆలపించారు. శాంతి, ప్రేమ, సోదరభావం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యక్రమాలు కొనసాగించారు. ఏసుక్రీస్తు జన్మ వెనక ఉన్న అసలు సందేశాన్ని ఫాస్టర్‌లు వివరించారు. ప్రేమ, క్షమ, త్యాగం, మానవత్వం లాంటి విలువలు ఈ ప్రపంచానికి ఎంత అవసరమో ఉపన్యాసం ద్వారా తెలిపారు. సమాజంలో పెరుగుతున్న ద్వేషం, అసహనం మధ్య క్రిస్మస్ పండగ మనకు శాంతి మార్గాన్ని చూపుతుందన్నారు. క్రిస్మస్ వేడుకల్లో చర్చ్‌ల ఫాస్టర్‌లు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు డిసిసిలో అవకాశం కల్పించాలి



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)ః మేడ్చల్ నియోజకవర్గం డిసిసి కార్యవర్గంలో మైనార్టీలకు అవకాశం కల్పియాలని కీసర మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఖాజామోనుద్దీన్ డిమాండ్ చేశారు. మెడ్చల్ నియోజకవర్గములో కాంగ్రెస్ పార్టీకి బలోపేతం కోసం మైనార్టీలు ఎంతో కృషి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ కట్టుబడి కష్టకాలంలో పనిచేసిన మైనారిటీలకు సరైన న్యాయం చెయ్యాలని, నియోజకవర్గంలో 70వేల వరకు మైనార్టీల జనాభా ఉందని గుర్తుచేశారు. మేడ్చల్ డిసిసి కమిటీలో మైనార్టీలకు స్థానం కల్పించాలని కోరారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

- మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్
- జగన్‌గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)ః అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ అన్నారు. గురువారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జగన్‌గూడ గ్రామంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్తో కలిసి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దోసకాయల వెంకటేష్ మాట్లాడుతూ, మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలనే లక్ష్యంతో మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలు అవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇర్రి రవీందర్ రెడ్డి, మూడు చింతలపల్లి మాజీ ఉపసర్పంచ్ వంగా వెంకటరమణారెడ్డి, నాయకులు బండి జగన్నాథం, నేమురి విష్ణు గౌడ్, గుర్రం బస్వా రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, రవీందర్, ఎం.డి. జాఫర్, వీరా రెడ్డి, సుధాకర్, బాలకృష్ణ, జయల పాండు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జానిగల శ్రీనివాస్, సుధాకర్, వీరన్న, నర్సిములు, శ్రీనివాస్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యం

## తడి పొడి చెత్త వేరు చేయాలని సూచించిన సాయి రాజ్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)ః ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి చెత్తబండిలోనే వేయాలని పోచారం శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సాయి రాజ్ సూచించారు. ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ సాయి తేజతో కలిసి గురువారం పోచారం సర్కిల్ పరిధిలోని చౌదరిగూడ, పోచారం టౌన్‌షిప్, కొర్రెముల, నారపల్లి ప్రాంతాల్లో పారిశుధ్య పనులపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికుల పనితీరును పరిశీలించి, రోడ్లపై చెత్త వేయరాదని స్థానికులకు సూచించారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా శుభ్రత పాటించాలని సూచించారు. సమిష్టి కృషితో స్వచ్ఛ వార్డులుగా మారతామని పేర్కొన్నారు. తనిఖీల అనంతరం టోల్‌గేట్ సమీపంలోని సర్వీస్ రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డును పరిశీలించి, చెత్తను ఎప్పటికప్పుడు ఎత్తివేయాలని సిబ్బందిని ఆదేశించారు. డంపింగ్ యార్డులకు గేట్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మల్లారెడ్డి, పలువురు మాజీ ప్రజాప్రతినిధుల హాజరు



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)ః దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రగతి నగర్ చర్చిలో క్రిస్మస్ పండుగను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరై క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అన్ని మతాల పండుగలను పరస్పర గౌరవంతో జరుపుకోవడమే భారతీయ సంస్కృతికి బలమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, దమ్మాయిగూడ మాజీ చైర్మన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్,మాజీ కౌన్సిలర్లు, మాజీ వార్డు మెంబర్ సాయినాథ్ గౌడ్, యువ నాయకుడు కౌకుట్ల రాహుల్ రెడ్డి తో పాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, క్రిస్మస్ సందేశాలతో కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. పెద్ద సంఖ్యలో క్రైస్తవ కుటుంబాలు హాజరై వేడుకల్లో పాల్గొని ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు.

ఘట్‌కేసర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మహారాజా రెస్టారెంట్ వెజ్ అండ్ నాన్ వెజ్ ను గురువారం మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్, మేడ్చల్ డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆయా పార్టీల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 25):



# కడ్తాల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

★కార్యక్రమంలో పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ బిక్షపతి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 25): కడ్తాల్ మండల కేంద్రంలో ఏసుక్రీస్తు పుట్టినరోజైన క్రిస్మస్ వేడుకలను క్రైస్తవసోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కడ్తాల్ సర్పంచ్ రాయికంటి బిక్షపతి ముఖ్య అతిధిగా హాజరై కేక్ కట్‌చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్నయ్య, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, వార్డుసభ్యులు, నాయకులు భానుకిరణ్, కృష్ణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## యేసుమార్గంలో ప్రతి ఒక్కరు నడవాలి : చర్చి సంఘం ఎవాంజీలిస్ట్ బి.అంజయ్య





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 25) ః యేసుమార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని దామరిగిద్ద నూతన అపోస్తులిక చర్చి సంఘం ఎవాంజీలిస్ట్ బి.అంజయ్య అన్నారు. యేసు క్రీస్తు జన్మదినం సందర్భంగా చేవెళ్ల మండల పరిధిలోని దామరిగిద్ద గ్రామంలో క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు భక్తులు ర్యాలీగా గ్రామంలోని వీధుల గుండా నృత్యాలు చేసుకుంటూ పాటలు పాడుతూ వచ్చారు. ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈసందర్భంగా నూతన అపోస్తులిక సంఘం పాస్టర్ (ఎవాంజీలిస్టు) బి.అంజయ్య భక్తులను ఉద్దేశించి సందేశమిస్తూ....యేసు క్రీస్తు లోక రక్షకుడని, సర్వమానవాళి ఏసు చూపిన శాంతి మార్గంలో నడవాలన్నారు. క్రీస్తు జీవితం మానవాళికి ఇచ్చిన మహోన్నత సందేశం ఇచ్చారు. సేవాగుణం ప్రతి ఒక్కరు కలిగి ఉన్నప్పుడే సమాజం అభివృద్ది చెందుతుందన్నారు. ప్రపంచానికి శాంతిని, ప్రేమను అందించిన దేవుడు ఏసుక్రీస్తు అని కొనియాడారు. క్రిస్మస్ పండుగ ప్రతి ఒక్కరిలో సోదరభావాన్ని పెంపొందింపజేయాలన్నారు. క్రీస్తు బోధించిన మార్గంలో నడిచి సమాజ ఉన్నతికి పాటుపడాలన్నారు. త్యాగం, మానవత్వం కలబోతే యేసుక్రీస్తు అని, ఏసు ఆశీస్సులతో అంతా సుఖశాంతులతో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రీస్టులు సిమోన్, నర్సింలు, డెకన్స్ సామెల్, పవన్, సంఘం సభ్యులు రాజు, మహేందర్, రవి, జంగయ్య, వెంకటేష్, శేఖర్, యోహన్, ప్రసాద్, ప్రకాష్, ప్రసాద్, నరేందర్, నవీన్, యేశోబ్, మహేందర్, రత్నకుమార్, మోయాబ్, సునీల్, సూర్యప్రకాష్, సాయి, ప్రభాస్, మనోహర్, క్రైస్తవ సోదర, సోదరిమనులు ఉన్నారు.

## క్రీడలు జాతీయసమైఖ్యత, స్నేహభావం పెంపుకు దోహదం చేస్తాయి

▶▶ చేగూర్‌లో విజయవంతంగా ముగిసిన మై భారత్ క్రీడాపోటీలు ▶▶ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సబ్ ఇన్‌స్పెక్టర్ దేవరాజు, సర్పంచ్ శ్రీశైలం, జిల్లా యువజన అధికారి ఇసయ్య ▶▶ విజేత జట్లను అభినందించి బహుమతులు అందజేసిన ఎస్.ఐ దేవరాజ్, యువజన అధికారి






నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 25): క్రీడలు దేహదారుఢ్యంతో పాటు జాతీయ సమైఖ్యత, స్నేహభావం పెంపుకు ఎంతగానో దోహదం చేస్తాయని నందిగామ సడ్ ఇన్‌స్పెక్టర్ దేవరాజ్ అన్నారు. గ్రామీణ క్రీడాకులంతా తమలోని ప్రతిభాపాఠవాలను క్రీడాపోటీల ద్వారా సద్వినీయోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు ఎదగాలని ఆయన పేర్కొన్నారు. నందిగామ మండలం చేగూర్ ప్రభుత్వ పాఠశాల మైదానంలో మై భారత్ ప్రతినిధి దాసరి శ్రీశైలం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా విద్యార్థినీ, విద్యార్థులకు బ్లాక్ స్థాయి కబడ్డీ, స్కిప్పింగ్, పరుగుపందెం, యువకులకు వాలీబాల్, షాట్‌పుట్, స్కిప్పింగ్, పరుగుపందెం క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడల్లో మండలపరిధిలోని మామిడిపల్లి, చేగూర్ 3జట్లు, నందిగామ 2 జట్టు, ఇన్ముల్‌నర్వ, కొత్తూరు 3 జట్లు పాల్గొనగా తిమ్మాపూర్ 2 జట్లు, తీగాపూర్, కన్హా గ్రామాల విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. పోటీలను చేగూర్ సర్పంచ్ శ్రీశైలం లాంఛనంగా ప్రారంభించగా ఈ పోటీలలో వాలీబాల్‌లో కొత్తూరు జట్టు విన్నర్‌గా, చేగూర్ యువకులు రన్నర్‌గా నిలిచారు. అదేవిధంగా కబడ్డీ పోటీలలో విజేతగా చేగూర్ విద్యార్థులు, రన్నర్‌గా మామిడిపల్లి విద్యార్థులు నిలిచారు. షాట్‌పుట్‌లో తీగాపూర్‌కు చెందిన ప్రవీణ్ ప్రతిభ కనపర్చగా పరుగుపందెంలో నందిగామ యువకులు విశాల్, అఖిల్ ప్రతిభను చూపారు. ఈ మేరకు గురువారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి నందిగామ ఎస్.ఐ దేవరాజ్, యువజన జిల్లా అధికారి ఇసయ్యలు ముఖ్య అతిధులుగా హాజరై క్రీడాపోటీల విజేతలకు బహుమతులు, ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మై భారత్ ప్రతినిధి దాసరి శ్రీశైలం మాట్లాడుతే బ్లాక్ స్థాయి పోటీల్లో ప్రతిభచూపిన క్రీడాకారులను జిల్లా స్థాయి కి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, పిఈటిలు సిద్ధార్థ, గోపాల్, దిలీప్, శ్రీకాంత్, నరేష్. ఉపాధ్యాయులు. మై భారత్ ప్రతినిధులు దాసరి శ్రీశైలం, క్రీడాకారులు క్రీడాభిమానులు యువకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి – అయ్యప్ప పూజలో పాల్గొన్న అమరేందర్ రెడ్డి





జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25):అయ్యప్ప దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని టిటిసిసి సెక్రెటరీ యేలిమేటి అమరేందర్ రెడ్డి అన్నారు. జిహెచ్‌ఎంసి సర్కిల్ పరిధిలోని బాలాపూర్ అయ్యప్ప సేవ సమితి ప్రాంగణంలో బుధవారం గురుస్వామి వంగేటి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో అమరేందర్ రెడ్డి పాల్గొని, పూజలు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి సభ్యులు అమరేందర్ రెడ్డిని ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ. అయ్యప్ప దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అన్నారు. స్వాములు శరణు ఘోషతో స్వామియే శరణం అయ్యప్ప అనే మంత్రంతో అయ్యప్పను ఆశ్రయించడం ద్వారా భక్తులు అన్ని కష్టాలనుండి విముక్తి పొందుతారన్నారు. అయ్యప్ప దీక్షలో ఉన్న స్వాములు పాటించే కఠోర నియమాలు శారీరక, మానసిక, శుభ్రత, బ్రహ్మచర్యం, నిత్య భజనతో వారు దైవానికి దగ్గర అవుతారన్నారు. అయ్యప్ప పడిపూజలు, భజన కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా ప్రజలందరిపై అయ్యప్ప ఆశీస్సులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు కృష్ణంరాజు గౌడ్, జూకంటి సురేష్ గౌడ్, లడ్డు శ్రీకాంత్, గుండోజి వెంకట చారి, బద్దం మల్లారెడ్డి, అత్తాపురం సీతారాం రెడ్డి, చిరంజీవి లాల్ కొంతం శ్రీనివాస్ రెడ్డి, మాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

## నైతిక రాజకీయాలకు ప్రతీక అటల్ బిహారీ వాజ్‌పేయి : కోలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్, మేజర్ న్యూస్(డిసెంబర్ 25):మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని బాలాపూర్ మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. రామిడి శేఖర్ రెడ్డి, పెద్దింటి సుధాకర్, మునగాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ జయంతి వేడుకలకు రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. అటల్ బిహారీ వాజ్‌పేయి రాజకీయాల్లో నైతిక విలువలకు మారుపేరుగా నిలిచారని అన్నారు. కేవలం ఆరు సంవత్సరాల ప్రధానమంత్రి పదవీకాలంలోనే దేశవ్యాప్తంగా అభివృద్ధికి బలమైన పునాదులు వేసిన ఘనత వాజ్‌పేయి దేనని పేర్కొన్నారు. ఆయనను "అజాత శత్రువు"గా దేశమంతా గౌరవించిందని తెలిపారు.దేశాభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ, సమన్వయ రాజకీయాలే వాజ్‌పేయి పాలనకు గుర్తింపని, ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కల్లెం లక్ష్మ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పెద్దింటి సుధాకర్, కొంతం సంపత్ రెడ్డి, రామిడి శేఖర్ రెడ్డి, మునగాల ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, లక్ష్మణ్ రాజు, సంబే రవికుమార్, కమల కుమార్, శశిబాబు, సూర్యప్రకాష్, రామిడి మహేందర్ రెడ్డి, రాజు గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవులు రాజకీయ రంగంలో రాణించాలి

★మండల యాదవ సంఘం అధ్యక్షులు పస్పుల పర్వతాలు యాదవ్



కందుకూరు, మేజర్ న్యూస్(డిసెంబర్ 25):యాదవులు రాజకీయ రంగంలో రాణించాలని మండల యాదవ సంఘం అధ్యక్షులు పస్పుల పర్వతాలు యాదవ్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఎన్నికైన ప్రజాప్రతనిధులకు గురువారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...యాదవులు అన్ని రంగాలలో రాణించాలని రాజకీయ, ఆర్థిక,సామాజిక రంగాలలో ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో యాదవ సంఘం మాజీ అధ్యక్షులు కన్నయ్యగారి బాల్‌రాజ్ యాదవ్,మండల కోశాధికారి నర్ల రామకృష్ణ యాదవ్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ నర్ల నర్సింహ,కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్,సాటు మైసయ్య, అగర్‌మియాగూడ సర్పంచ్ బెల్లి సప్న శ్రీనివాస్ యాదవ్,గూడూరు, మీర్‌ఖాన్‌పేట్ ఉపసర్పంచ్‌లు ఎ.మల్లేష్ యాదవ్, పంతం మల్లేష్ యాదవ్, వార్డు సభ్యులు శ్యామలమ్మ,సుగుణమ్మ,యాదయ్య,పవన్‌యాదవ్, మారమోని రాజు,అంజనేయులు,బద్దుల మల్లేష్ యాదవ్, అంజనేయులు, రమేష్,సువర్ణ,ఎల్లంపల్లి శ్రీశైలం,మధుసుధన్ యాదవ్‌లు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని వాజ్ పేయి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి

▶▶ బిజేపి వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లద్ రావు ▶▶ వాజ్ పేయి విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

▶▶ కుల్కచర్లలో ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పాయ్ 101వ జయంతి వేడుకలు





కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)፥ నేటి తరం రాజకీయ నాయకులకు స్పూర్తి ప్రధాత అటల్ బిహార్ వాజ్ పేయి అని భాజపా సీనియర్ నాయకులు, వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలో బిజెపి కార్యాలయంలో బీజేపీ మాజీ ప్రధానమంత్రి భారతరత్న దివంగత నేత అటల్ బిహారి వాజ్ పాయ్ 101వ జయంతి వేడుకలను బీజేపీ మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఆయన సేవలను పలువురు కొనియాడారు. అంతకు ముందు ఎంపిడిఓ కార్యాలయం ఎదుట వాజ్ పాయ్ విగ్రహం ఏర్పాటు కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వార్వాల అంజిలయ్య,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య, దిశ కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరామ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బృంగి హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్ ముదిరాజ్, పిఎన్.పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, ఉప సర్పంచ్ తలారి విజయ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, మోనాచారి,అన్నసారం శ్రీశైలం,గుండుమల్ల రాజు, మాజీ ఉపసర్పంచ్ పాండురంగ చారి, నీరటి కర్ణయ్య, కాటన్ పల్లి మహిపాల్,పంతుల శివ, మాతే సాయి,వార్డు సభ్యులు గాదె లక్ష్మి, ఉత్తర కుమారి, కర్రె వినోద్, మోత్కూరి వెంకటేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు పోమాల నరేష్,సిహెచ్.హన్మంతు, పెరమళ్ళ వెంకటేష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు మహేష్ నాయక్, ఓబీసీ మెర్చ మండల అధ్యక్షుడు చలివేంద్రం మహేష్,మండల ఉపాధ్యక్షుడు బిజ్జారం రామచంద్రయ్య, కొండ ఆంజనేయులు, వార్ల రామస్వామి, రాఘవేంద్ర చారి, ఏదుల సంతోష్ గౌడ్, కామన్నపల్లి శ్రీనివాస్, అనిల్, జంగం మణికంఠ,ఐలగారి కృష్ణయ్య,శివ, బిజ్జారం రాములు, కాటన్ పల్లి మధు, ఆంజనేయులు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సుతారిగూడ కండ్లకోయలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

▶▶ ప్రేమ శాంతి సందేశం సమాజానికి అవసరం ▶▶ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 25): గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుతారిగూడ, కండ్లకోయ ప్రాంతాల్లో జీసస్ ఫెయిత్ మినిస్ట్రీస్ చర్చ్‌తో పాటు ఇతర చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరై క్రైస్తవ సోదరసోదరీమణులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, కరుణ, సహనం వంటి విలువలు నేటి సమాజానికి అత్యంత అవసరమని అన్నారు. అన్ని మతాలూ మానవతా విలువలను బలపరిచే సందేశాలనే ఇస్తాయని, అవి ప్రజల జీవితాల్లో ఆచరణలోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిసెల సురేందర్ ముదిరాజ్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వా రవి ముదిరాజ్, మాజీ సర్పంచులు నరేందర్ రెడ్డి, స్వామి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్, ఓబీసీ సెల్ అధ్యక్షులు బట్టి విజయ్, ఐఎన్‌టీయూసీ నాయకులు కావేరి శేఖర్, దొడ్ల మోహన్, మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్, నాయకులు సురేష్ రెడ్డి, మల్లేష్, రాజేందర్, యువజన కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు నవీన్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు సంతోష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మార్మోగిన ప్రార్థనా మందిరాలు

▶▶ దేవనూర్ గ్రామంలో క్రిస్మస్ సంబరాలు

▶▶ పలువురు గ్రామస్తులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన నేతలు



యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)፥ మండలం పరిధిలో దేవనూర్,జుంటుపల్లి,బెన్నూర్ రాస్నం,తదితర గ్రామలలో ఘనంగా క్రిస్మస్ పండగను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.దేవనూర్ గ్రామం లో గురువారం ఉదయం నుంచి చర్చీలలో పాస్టర్ కృపాకర్ పాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక క్రిస్మస్ ప్రార్థనలు నిర్వహించి క్రైస్తవ సోదరులు కుటుంబ సమేతంగా చెర్చీలలో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.అందరూ కలిసి ఏసును భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. చెర్చీలలో ప్రార్థనల అనంతరం ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ తాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మెట్లి.ఆశన్న, మంత్రి.వెంకటయ్య, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మెట్లి. సూర్యప్రకాష్, యువ నాయకులు కిరణ్ కుమార్, మెట్లి.కృష్ణ, రామచందర్, నరేష్, కృష్ణ, శ్రీనివాస్, నరేందర్, నర్సిములు, అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆర్థిక సహాయం అందజేసిన పామెన గ్రామస్థులు

▶▶ చేవెళ్ల మిర్జగూడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులు కోల్పోయి అనాథలైన చిన్నారులు ▶▶ రూ.76500 ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్న పామెన గ్రామస్థులు



యాలాల,మేజర్ న్యూస్ (డిసెంబర్ 25): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జగూడ గ్రామ సమీపంలో ఇటీవల ఆర్టీసీ బస్సు, టిప్పర్ లారీ ఢీ కొట్టిన ఘటన లో మండల పరిధిలోని హాజీపూర్ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు కోల్పోయి ఇద్దరు చిన్నారులు అనాథలయ్యారు. అట్టి విషయంపై స్పందించిన చేవెళ్ల మండలం పామెన గ్రామస్థులు గ్రామస్థుల తరపున ప్రమాదంలో తల్లితండ్రులను కోల్పోయిన చిన్నారులకు రూ. 76,500, ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దావల్ గారి గోపాల్ రెడ్డి, మండల కార్యదర్శి, ఎర్ర గోపాల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు, అజ్జాపురం రాజేంద్రరెడ్డి, కృష్ణారెడ్డి, ఆజ్బార్, సర్పంచి, రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభువు ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషంగా జీవించాలి

▶▶ గత ప్రభుత్వం లో క్రిస్టియన్, మైనార్టీ లకు ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలు అమలు ▶▶ తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెల్లడి





తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)፥ ప్రభువు ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషంగా జీవించాలి అని, శాంతి, సమరష్యానికి ప్రతి రూపం యేసు ప్రభు అని తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. క్రీస్మిస్ పండుగ సందర్భంగా గురువారం నాడు తాండూరు లోని వివిధ చర్చ్ లల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా పైలెట్ మాట్లాడుతూ ప్రభువు ఆశీషులు అందరి పై ఉండాలి అని అన్నారు గత బీ ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వహయాంలో క్రిస్టియన్, మైనార్టీ లకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది అని గుర్తు చేశారు అలాగే పాత తాండూరు లో జరిగిన అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమలల్లో బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేతలు పట్లోళ్ల నర్సిములు, శ్రీనివాస్ చారి, రుక్మాపూర్ రమేష్. తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశానికి సరికొత్త దశ, దిశ చూపిన మహానేత అటల్ బిహారీ వాజ్‌పేయి

★ 101వ జయంతి సందర్భంగా కీసర ప్రభుత్వ దవాఖానలో సేవా కార్యక్రమం



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)፥ దేశానికి సరికొత్త దశ, దిశను అందించి ప్రధాని పదవికే వన్నె తెచ్చిన నిష్కలంక నేత, గొప్ప వక్త, కవి, రచయిత, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతిని పుర స్కరించుకుని గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిచేలిమి కృష్ణ ఆధ్వర్యంలో, కిసాన్ మోర్చా రాష్ట్ర పార్టీ సూచన మేరకు కీసర ప్రభుత్వ దవాఖానలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రిలో జన్మించిన రోజువారి చిన్నారులకు ధరించే దుస్తులు, బేబీ కిట్ ప్యాక్‌లను అందజేశారు. ఈ కార్య క్రమంలో బీజేపీ నాయకులు మెట్టు కృష్ణ యాదవ్, చిన్నంగిని సుధాకర్, మెట్టు మహేందర్ యాదవ్, కాటం మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ఆశయాలను స్మరించుకుంటూ, సమాజ హితానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ప్రేమ, శాంతి, సోదరభావాలకు ప్రతీక క్రిస్మస్

★ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి




శామిర్ పేట,మేజర్ న్యూస్(డిసెంబర్ 25) ፥ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తూంకుంట, దేవరయాంజాల్, శివ శివానీ కాలనీ ప్రాంతాల్లో క్రిస్మస్ పండుగ వేడుకలు చర్చిల్లో ఘనంగా నిర్వహించారు. పాస్టర్లు సూర్య ప్రకాశ్, ఇమాన్యుల్, రాజాధి ప్రసాద్, కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు, సందేశాలతో వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. నిర్వాహకుల ఆహ్వానం మేరకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆర్టీఏ మెంబర్, తూంకుంట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి ఈ క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు. ఆయన చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగం, శాంతి, సోదరభావాలకు ప్రతీక అని అన్నారు. అన్ని మతాలు సమానమని, పండుగలు సమాజంలో ఐక్యతను, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పన్నాల వీరారెడ్డి, మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్, రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహా రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు దుర్గం ప్రకాష్ గౌడ్, నాయకులు దుసరి మహేష్ గౌడ్, నానిగళ్ళ శ్రీనివాస్, పనగట్ల శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# నట్టల నివారణతో పశుసంపద అభివృద్ధి

★ మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)ః పశువుల ఆరోగ్య సంరక్షణలో నట్టల నివారణ అత్యంత కీలకమని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్ అన్నారు. గురువారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవరం గ్రామంలో వెటర్నరీ డాక్టర్ వాసుదేవా రెడ్డి ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సిములు యాదవ్ గొర్రెలు, మేకలకు టీకాలు, మందులు వేయించి పశుపోషకులను అవగాహన పరచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా పశువులకు వివిధ రకాల వ్యాధులు సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, అందువల్ల ముందస్తుగా టీకాలు, నివారణ మందులు వేయించుకోవడం ద్వారా పశుసంపదను కాపాడుకోవచ్చని సూచించారు. పశువుల ఆరోగ్యం మెరుగుపడితేనే పశుపోషకుల ఆర్థిక స్థితి బలపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల?మేకల పెంపకం కాపర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎక్కాల దేవి కొమురయ్య, మండల అధ్యక్షులు బొమ్మలపల్లి శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బండి జగన్నాథం, బాలకృష్ణ, బాలయ్య, ఆనంద్ రెడ్డి, మహేష్, యాదయ్య, చంద్రయ్య, గణేష్, కొమురయ్య, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న ప్రభుత్వచీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి

## పలువురితో కలిసి పాల్గొన్న పట్నం







తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)ః తాండూరు పట్టణంలో గురువారం నాడు జరిగిన అయ్యప్ప స్వామి పూజతో పాటు. క్రిస్మస్ పండుగ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. పలువురు నేతలు. తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా పాత తాండూరు లో గల శ్రీ వెంకటేశ్వర రామలింగే స్వర దేవాలయం, మణికంఠ ఆశ్రమం లో జరిగిన అయ్యప్ప స్వాముల పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు అలాగే పట్టణంలోని పలు చోట్ల ఉన్న చర్చ్ లల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమలల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు గడ్డలి రవీందర్, రఘు, అబ్దుల్ ఖావి. శేఖర్, భగవాన్, సాంకేత్, శివ నందు. తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆపడం సంతోషకరం

## చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి





శంకరపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 25) శంకర్పల్లి రైల్వే స్టేషన్ లో రెండు ఎక్స్ప్రెస్ రైళ్ళను ఆపడం సంతోషకరమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి శంకరపల్లి రైల్వే స్టేషన్ లో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంతో కలిసి పర్భని ఎక్స్ప్రెస్సు ప్రారంభించారు. అదే రైలులో ఇద్దరు కలిసి నగరం వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వచ్చినప్పుడు శంకరపల్లి రైల్వే స్టేషన్ లో కావలసిన సదుపాయాల గురించి కూడా వారికి తెలపడం జరిగిందని, త్వరలోనే స్టేషన్ ఆధునికరణ జరుగుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వాసుదేవ్, దయాకర్ రెడ్డి, రామ్మోహన్, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, నందు, తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనను పరిచయం చేసిన గొప్ప దార్శనికుడు వాజ్ పాయి

▶▶ బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు పల్లె కృష్ణ గౌడ్ ▶▶ మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో వాజ్‌పాయి జయంతి కార్యక్రమం



కందుకూరు,మేజర్‌న్యూస్( డిసెంబర్ 25): దేశంలో సుపరిపాలనను పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి ,నవశకానికి స్ఫూర్తి నిచ్చిన జనహృదయనేత ,నిరాడంబరత గల అధినేత నవీనభారత నిర్మాత,భారతరత్న , అజాతశత్రువు అటల్ బిహారి వాజ్‌పాయ్ అని బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు పల్లె కృష్ణ గౌడ్ కొనియాడారు. అటల్‌జీ జయంతీని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో వాజ్‌పేయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... అటల్‌జీ విద్యావేత్త బహుభాషా కోవిదుడు. దేశానికి దిశానిర్దేశంకోసం పాత్రీకేయ జీవితాన్ని ప్రారంభించార న్నారు.తన పదునైనా భావజాలంతో పాంచజాన్యాన్ని పూరించి తన కలంనుండి జాలువారిన సంపాదకీయాలు ధర్మాన్ని నిర్వర్తించేటట్లు చేశాయని అన్నారు.దేశంలో వివిధ రాజకీయ పక్షాలు దేశాన్ని పాలించాయనీ, దేశానికి పట్టిన దుర్మలాన్ని వదిలించిలించడానికి క్రియాశీల రాజకీయాన్ని ప్రారంభించారన్నారు.దేశంలో కేవలం రెండు సీట్లతో ప్రారంభించి దేశానికి ప్రాతినిథ్యం వహించే విధంగా భారతీయ జనతా పార్టీని నిలబెట్టారన్నారు. తన రాజకీయా జీవితంలో కాశ్మీరం నుండి కన్యాకుమారి వరకు ఉన్న జాతీయ రహదారులను అభివృద్ది చేసిన ఘనత వాజ్‌పేయికి దక్కుతుందని అన్నారు.ఆయన మానస పుత్రిక సర్వశిక్షఅభియాన్ అక్షరాస్యత సాధించాలనీ గ్రామీణ ప్రాంతంలో ప్రాథమిక ,మాధ్యమిక విద్యను అందరికీ అందించాలనే దృఢ సంకల్పంతో సర్వశిక్ష అభియాన్ ప్రారంభించారని పేర్కొన్నారు. దేశానికి దశదిశ చూపించిన ప్రజ్ఞాశాలి,సుదీర్ఘ రాజకీయ అనుభవశాలి కనుకనే ఆయన జన్మదినోత్సవాన్ని సుపరిపాలన దినోత్సవంగా ప్రకటించిందని వారు ఈసందర్భంగా సూచించారు.కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి గౌర ప్రభాకర్,బీజేపీ సీనియర్ నాయకులు అంబటి యాదగిరి, సోమరాజు వెంకటేష్, గంగుల వెంకట్‌రెడ్డి, బాలరాజ్,సురేష్, మహేందర్,పులిమామిడి ఉపసర్పంచ్ రాములు, అంజిరెడ్డి, రవీందర్, డిల్లీ అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంఘాల ఐక్యతతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

★ పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

## అన్నోజిగూడ ముదిరాజ్ సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)ః సంఘాలు తమ అభివృద్ధితో పాటు సామాజిక శ్రేయస్సుకు కృషి చేయాలని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. గురువారం జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోన్, పోచారం సర్కిల్ పరిధి అన్నోజిగూడలో ముదిరాజ్ సంఘం నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ సంఘం అధ్యక్షులు నల్లవెల్లి రమేష్ ముదిరాజ్, ఇతర ముదిరాజ్ నేతల సమక్షంలో ఆవిష్కరించబడింది. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ ఐక్యతతో ఉన్నప్పుడే సంఘం అభివృద్ధి సాధ్యమవుతుంది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు పసులాది మల్లేష్, కార్యదర్శి దర్నబోయిన శ్రీనివాస్, కోశాధికారి జవాజి అశోక్, సహాయ కార్యదర్శి ధర్నబోయిన ఆనంద్, సలహాదారులు జవాజి బిక్షపతి, నల్లవెల్లి గణపతి, పసులాది కుమార్, కార్యదవర్గ సభ్యులు ధర్నబోయిన రాజశేఖర్, చింతకాయల కృష్ణ, నల్లవెల్లి మురళి, గువ్వ రాజు, ఆనంద్ కుమార్, నల్లవెల్లి వినోద్, కీర్తి రమేష్, చెంచుల శివ, శ్రీరామ్ శ్రీనివాస్, డి మహాలింగం, సంగరాబోయిన భరత్ కుమార్, నీలం సతీష్, దండు సాయి కుమార్, గుమ్మడి వినోద్, ధర్నబోయిన విశ్వ, ముసిరిగారి యశ్వంత్, వెల్డింగ్ కృష్ణ, పోలీస్ బుచ్చన్న, జవాజి కౌశిక్, పసులాది పవన్, కాట్రపల్లి తరుణ్, అన్నోజిగూడ బిసి సంఘం నాయకులు యంజాల భాస్కర్ గౌడ్, యంజాల శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఘనంగా సాగి, కొత్త సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణకు సంఘ సభ్యులు, స్థానికులు ఉత్సాహంగా హాజరయ్యారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



షాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25) షాబాద్ మండల కేంద్రంలోని జై భీమ్ కాలనీలో క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. షాబాద్ లోని రోమన్ క్యాథలిక్ చర్చిలో ఫాదర్ భరత్ ఆధ్వర్యంలో, ఎంబి బెరాక చర్చిలో పాస్టర్ శేఖర్ బాబు ఆధ్వర్యంలో డిసెంబర్ 25న క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అనేక ప్రజలు దేవుని వెతుకుతూ వెళ్తున్నారని,కానీ ఏసుక్రీస్తు ప్రజలను వెతుక్కుంటూ వచ్చాడని తెలిపారు. నేనే సత్యం, నేనే జీవం, నేనే మార్గం అని ఏసుక్రీస్తు ప్రజలకు ఉపదేశించాడని, అదేవిధంగా తన జీవితాన్ని జీవించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో జరిగిన వివిధ వేడుకల్లోపాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

★ పలువురు నేతలతో కలిసి పాల్గొన్న బుయ్యని





తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)ః తాండూరు పట్టణంలో గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వివిధ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు. పార్టీ నేతలతో కలిసి ఆయన పాల్గొన్నారు పాత తాండూరు లోని శ్రీ వెంకటేశ్వర దేవాలయం, మణికంఠ ఆశ్రమం లో జరిగిన అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు అలాగే తాండూరు టౌన్ లోని వివిధ చోట్ల ఉన్న చర్చ్ లల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు వారు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమలల్లో కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ధార సింగ్, మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి. నేతలు ప్రభాకర్ గౌడ్, నర్సిములు. తదితరులు పాల్గొన్నారు.

# ప్రభువు ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో జీవించాలి

▸▸ శాంతి, సామరస్యానికి ప్రతిరూపం యేసు ప్రభువు

▸▸ బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్, మైనార్టీలకు ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలు అమలు

▸▸ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ డిసెంబర్ 25:– తాండూరు మండల పరిధిలోని అంతారం గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభువు ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. శాంతి, సామరస్యానికి ప్రతిరూపం యేసు ప్రభువు అని ఆయన పేర్కొన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్, మైనార్టీల కోసం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్ వడ్డె రాములు, సాయిపూర్ నర్సిములు, గ్రామ సర్పంచ్ వార్డ్ నెంబర్లు, క్రైస్తవ మత సోదరులు పాస్టర్ పాల్గొన్నారు.

# దేశహితమే లక్ష్యంగా అటల్ జీ జయంతి వేడుకలు

## కోల బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ సుపరిపాలన దినోత్సవం



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్, 25)ః భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని జాతీయ సుపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని కీసర మండల అధ్యక్షులు కోల బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రం కీసర ప్రధాన చౌరస్తాలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అటల్ జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దేశ పాలనకు నైతిక విలువలు, పారదర్శకత, ప్రజాహిత దృష్టికోణాన్ని అందించిన మహానీయుడిగా అటల్ జీని నాయకులు స్మరించారు. దేశహితమే లక్ష్యంగా సాగిన ఆయన పాలన నేటి ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోల బాలరాజు యాదవ్ మాట్లాడుతూ...రాజకీయాల్లో హుందాతనం, సమన్వయం, దేశహితాన్ని ప్రధానంగా నిలిపిన మహానాయకుడు అటల్ జీ అని కొనియాడారు. ఆయన ఆశయాలు ప్రతి కార్యకర్త హృదయంలో నిలిచి, గ్రామస్థాయి వరకు సుపరిపాలన విలువలు విస్తరించేలా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా సెక్రటరీ బోడ శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మెట్టు కృష్ణ యాదవ్, గుండబోయిన ఐలయ్య యాదవ్, దొబ్బల శ్రీశైలం కురుమ, ఏలూరు సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే మండల ప్రధాన కార్యదర్శులు నల్ల వెంకటరెడ్డి, అబ్బబోయిన నాగరాజ్, కీసర మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు శాలిని, మండల నాయకులు పొట్ట ఆంజనేయులు, అబ్బబోయిన జంగాలు, గొసుల శ్రీనివాస్, బోడ నర్సింగ్ రావు, బండారి నరసింహ యాదవ్, దేశం రమేష్ గౌడ్, అన్నోజిగూడ మల్లారెడ్డి హాజరయ్యారు.అదేవిధంగా బూత్ అధ్యక్షులు దుర్గం వేణు యాదవ్, చంద్రమౌళి చారి, నాగరాజు, ఆంజనేయులు, చిక్కుడు సత్యనారాయణ, సందీప్ ముదిరాజ్, జిన్నారం వేణు, బత్తుల కుమార్, కోల శ్రీనివాస్‌తో పాటు మండల సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల యువత అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### అటల్ బిహారీ వాజ్ పాయ్‌కి నివాళ్లు అర్పించిన చిత్ర లే అవుట్ కాలనీ వాకర్స్ క్లబ్ – యస్.ఆర్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు

### వాజ్ పాయ్ దేశానికి చేసిన సేవలను కొనియాడిన వక్తలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజ కవర్గం చిత్ర లే అవుట్ కాలనీ పార్క్‌లో వాకర్స్ క్లబ్ , యస్.ఆర్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పాయ్ 101వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతాళకు కట్టుబడి ప్రధానిగా దేశ స్థితి గుతలలో మార్పు తీసుకువచ్చి, ఆర్థిక, సాంకేతిక రక్షణ పరంగా భారత్ ప్రగతి సాధించడంలో చెరగని ముద్ర వేసిన మహా నేత ఆటల్ బిహారీ వాజ్ పాయ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా పాల్గొని చిత్ర లే అవుట్ కాలనీ అధ్యక్షులు పెండ్యాల నగేష్, వాకర్స్ క్లబ్ జిల్లా (301) ఎలక్ట్ గవర్నర్ బి. గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ అనేక అడ్డంకులు విపరీత పరిస్థితులు సవాళ్లు, ముళ్లతో నిండిన రాజకీయ ప్రయాణాన్ని ధైర్యంగా ఎదుర్కొం టూ దేశ చరిత్రలో తొలి కాంగ్రెస్సేతర ప్రధాన మంత్రిగా నిలిచిన అసాధారణ నాయకుడు వాజ్‌పాయ్ అన్నారు. గొప్పదార్శనికుడు, అచంచల దేశ భక్తుడు, నిబద్ధత కలిగిన రాష్ట్రీయ వాది అంతకుమించి అపూర్వమైన మానవతా వాది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి గ్రూప్ మేనేజర్ బ్రాహ్మజీరావు, చిత్ర లే అవుట్ వాకర్స్ క్లబ్ సభ్యులు, కలనీ మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారికి పుష్టికరమైన అల్పాహారం అందజే శారు. రాములు నేత వందన సమర్పణతో కార్యక్రమాన్ని ముగించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా కురణామయుడి జన్మదిన వేడుకలు

## – వేకు జామునుంచే చర్చీల వద్ద ప్రత్యేక ప్రార్థనలు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 25)ః పెద్దే ముల్ మండలంలోని తట్టెపల్లి, పెద్దేముల్, అడ్కిచెర్ల, ఇందూరు, కందనెల్లి, మారేపల్లి, తింసాన్‌పల్లి, రెగోండి, కోండాపూర్, జనగాంతో పాటు పలు గ్రామాలల్లో గురువారం మేకు జామునుంచే కరుణామయుడి (క్రిస్మస్) పర్వదినాన్ని పురష్కరించుకోని చర్జీలల్లో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.పర్వదినం సందర్భంగా కేక్ కట్ చేశారు.దీంతో చర్జీలు భక్తులతో కళ కళలాడాయి. ఉదయం 5గంటల నుండే చర్జీల వద్ద ప్రత్యేక ప్రార్థనలు, భజన కీర్తనలు నిర్వహించారు.క్రీస్తు చరిత్రను వర్ణిస్తు పాస్టర్‌లు ప్రవచనాలు వినిపించారు.ఏసుక్రీస్తు జననం, మరణం ఆయన సందేశాన్ని పాస్టర్‌లు సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

## మాజీ ప్రధాని వాజ్ పేయి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి

▸▸ బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. సదనంద రెడ్డి

▸▸ వికారాబాద్ లో ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పాయ్ 101వ జయంతి వేడుకలు



వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)ః నేటి తరం రాజకీయ నాయకులకు స్ఫూర్తి ప్రధాత అటల్ బిహార్ వాజ్ పేయి అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. సదానంద రెడ్డి అన్నారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని ఆయన నివాసంలో బీజేపీ మాజీ ప్రధానమంత్రి భారతరత్న దివంగత నేత అటల్ బిహారి వాజ్ పాయ్ 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఆయన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీదేవి, బిజెపి నాయకులు అమరేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ రవీందర్‌కు ఘన సన్మానం



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25)ః కుల్కచర్ల మండల పరిధిలోని చెరువు ముందలి తండా గ్రామపంచాయతీ (ఏ) కి చెందిన రవీందర్ నాయక్ గ్రామంలో సామాన్య కార్యకర్త స్థాయి నుండి సర్పంచ్ గా విజయం సాధించిన సందర్భంగా అంతారం గ్రామస్తుల ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రమౌళి, కమ్మరి రాజయ్య, దుర్గం వెంకటయ్య, పెరుమళ్ళ గోపాల్ గౌడ్, బోయిని బచ్చయ్య, కుమ్మరి మైబు, వార్వాల్ వెంకటేష్, వేపూరి మొగులయ్య, హోబే నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ శ్రేణులు ఉద్యమాల బాట పట్టాలి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను సాధించేందుకు బీసీ శ్రేణులు ఉద్యమ బాట పట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ పిలుపునిచ్చారు. హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో గురువారం జరిగిన బీసీ నేతల మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికలను నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం అదే దుర్బుద్ధితో మళ్లీ ఎన్నికలకు పోయేందుకు సిద్ధమవుతుందని అన్నారు. వచ్చే నెలలో ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో రిజర్వేషన్ ల ప్రస్తావన లేకుండానే సభను నడిపించేందుకు సమాయత్తం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ దుర్బుద్ధి బీసీల కండ్లకు కట్టినట్టు కనిపిస్తుందని అన్నారు. అగ్రకుల పార్టీలు సైతం ఈ విషయంలో మౌనంగా ఉండడం గర్హనీయమని చెప్పారు. ఈనెల 27న కాచిగూడ లోని అభినందన్ హోటల్లో సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనికి అన్ని బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు, కుల సంఘాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కోల జనార్ధన్ మాట్లాడుతూ, బీసీలు ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో తమ సత్తా చాటాలని అన్నారు. బీసీల హామీని అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వపై ఉందని నొక్కి చెప్పారు. కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం యుద్ధం ప్రకటించాలని కోరారు. నాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన బీసీలను ఏకం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు ఉంచుతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీసీ నేతలు పర్వత సతీష్ కుమార్ ,రవీందర్, అరుణ్, నాగేశ్వరరావు షేర్ పల్లి, కుందేటి రవి మహారాజ్ తదితరులు పాల్గొన్నారు

సూర్య
10
శుక్రవారం
26 డిసెంబర్ 2025

# ఎమ్మెల్యేను కలిసిన అల్లవాడ గ్రామస్తులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 25) ః అల్లవాడ సర్పంచ్ జుట్టు లావణ్య(స్వతంత్ర అభ్యర్థి), ఉపసర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, వార్డు సభ్యులతో కలిసి ఎమ్మెల్యే కాలె యాదయ్యను గురువారం కలిశారు. ఈసందర్భంగా కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. గ్రామాభివృద్ధికి సహకారం అందించాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు మాణిక్‌ప్రభు, రాధిక, శ్రీనివాస్, పద్మమ్మ, రామకృష్ణారెడ్డి, నాయకులు యాలాల మహేశ్వర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## గ్రామ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతూ రోడ్డు సైడ్ పిచ్చి మొక్కలన తొలగించిన సర్పంచ్ ఇమ్మిడి మహేష్





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 25) : గ్రామ ప్రజలకు ఎలాంటి ఇంబ్బందులు కలగకుండా చూసుకుంటు ప్రజల సహకారంతో గ్రామ అభివృద్దే ధ్యేయంగా ముందు సాగుతానని వెంకట్రావుపేట్ గ్రామ సర్పంచ్ ఇమ్మిడి మహేష్ అన్నారు. దోంగ రోడ్డు చౌరస్తా పద్మా గారెడ్డె నుండి వెంకట్రావుపేట్ గ్రామం, గట్టిప్పలపల్లి గ్రామ శివారు వరకు రోడ్డుకు ఇరువైపులా వేపుగా పెరిగిన పిచ్చి మొక్కలతో రోడ్డు టర్నింగుల వద్ద వాహనాలపై వెలుతున్న వాహనం దారులకు ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపంచకపోవడంతో తరుచు అనేక ప్రయాదాలు చోటు చేసుంటున్నాయి. గత కొన్ని రోజుల క్రితం ఎదురెదురుగా రెండు వాహనాలు డీకొనడంతో ఇద్దరు వ్యక్తులు మృత్యువాత పడ్డారు. ప్రమాదాలు జరగకూడదన్న నెపంతో గ్రామ సర్పంచ్ ఇమ్మడి మహేష్ గత రెండు రోజులుగా జేసిబితో రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తోలగించడం జరిగింది. రోడ్డుకు ఇరువైపుల ఉన్న మొక్కలకు తొలగించి రోడ్డు క్లియర్ చేయడంతో రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు హర్షం వ్యక్త చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇమ్మడి మహేష్, వార్డు సభ్యులు మహేష్, రాజు, నాయకులు శివ, నర్సింహ్మా, సుధాకర్, కృష్ణయ్య, తదితరులు పాల్గోన్నారు.

## దేశం గర్వించే వ్యక్తి 'వాజ్‌పేయి'

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి
- బిజెపి మండల అద్యక్షుడు నూకం రాజు
- మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి జయంతి






మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25) : భారతదేశం గర్వించే మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని వాజ్‌పేయి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అద్యక్షుడు నూకం రాజు ఆధ్వర్యంలో వాజ్‌పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలో వృద్దులకు, రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. వాజ్‌పేయి హయంలో దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంకట్ రెడ్డి జిల్లా ఉపాద్యక్షులు దన్నె భాషయ్య, జిల్లా నాయకులు పాండాల జంగయ్య గౌడ్, మహేశ్వరం గోవర్దన్ చారి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చివిరాల పాండు, నాయకులు సిద్దన్నగారి వెంకట్ రెడ్డి, తాళ్లపల్లి గూడ సర్పంచ్ జోగు శంకరయ్య, నోముల ఉపసర్పంచ్ దండేట్కర్ దుర్గ ప్రసాద్, నాయకులు దండేట్కర్ హరిచరణ్, సిద్దన్నగారి శ్రీకాంత్ రెడ్డి, బిజెవైఎం మండల నాయకుడు దండేట్కర్ విజయ్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలితీవ్రతకు మూర్ఛవ్యాధిగ్రస్తుడి మృతి



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 25): నందిగామ మండల కేంద్రం సమీపంలోని లక్ష్మిమెగా సిటి వెంచర్‌లో చలి తీవ్రతకు తట్టుకోలేక మూర్ఛవ్యాధిగ్రస్థుడు మృతి చెందినట్లు నందిగామ సి.ఐ ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం షాద్‌నగర్ ఫరూక్‌నగర్ మండలం జిహెచ్‌ఆర్ కాలనీకి చెందిన నక్కల శరత్ (48) అనే వ్యక్తి చిన్నతనం నుండే మూర్ఛవ్యాధితో బాదపడుతూ అవివాహితుడిగా తల్లిదండ్రుల వద్దనే జీవిస్తుంచేవాడు. ఈనెల 20న సాయంత్రం 5గంటల సమయంలో బయటికి వెళ్ళివస్తానని తల్లి వీరమణితో తెలిపి వెళ్ళి తిరిగి రాకపోవడంతో ఈనెల 22న నందిగామ పోలీస్‌స్టేషన్‌లో కుటుంబీకులు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందని వివరించారు. ఈ క్రమంలో మృతుడి తమ్ముడు నక్కల నరేష్‌గౌడ్ గురువారం నందిగామ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తన అన్న నందిగామ సమీపంలోని లక్ష్మిమెగాసిటి వెంచర్‌లో చనిపోయి ఉన్నట్లు ఉదయం 11గంటలకు సమాచారం అందిందని, చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున్నే తమ అన్న మృతిచెందివుండవచ్చని, ఎవరిపై అనుమానం లేదని ఫిర్యాదులో వివరించడంతో కే సు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ ప్రసాద్ వివరించారు.

## చిన్నారి గుండె ఆపరేషన్‌కు ఉప్పల వెంకేష్ 25వేలు ఆర్థిక సాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 25) : తన పదకొండు నెలల చిన్న అబ్బాయి ఆరోగ్య సమస్య బాదపడుండగా ఆసుపత్రికి తీసుకెళ్ళగా గుండె ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలపడంతో చిన్నారి తల్లిదండ్రులు తెలంగాణ రాష్ట్ర విషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్‌ను సంప్రదించగా స్పందించిన ఆయన చిన్నారి ఆపరేషన్‌కు తన వంతు సహకారం అందజేశారు. మండల పరిదిలోని అంతారం గ్రామానికి చెందిన అంజనేయులుగౌడ్ తన పదకొండు నెలల అబ్బాయి గుండె సంబందిత సమస్యతో బాదపడుతండగా వైద్యులు చిన్నారికి గుండె ఆపరేషన్ చేయాలని అంజనేయులుగౌడ్‌కు తెలపడంతో నిరుపేద కుటుంబానికి చెందిన అంజనేయులుగౌడ్ గ్రామస్తులతో కలిసి హైదరాబాద్‌లోని ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేస్‌ను గురువారం కలవగా చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న ఉప్పల వెంకటేష్ చిన్నారి గుండె ఆపరషన్‌కు తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు సహకారంతో 25వేల రూపాయలు మాజీ జడ్పిటీసీ పద్మ నర్సింహ్మా ముదిరాజ్, మండల బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సాయంగా అందజేశారు. చిన్నారి ఆరోగ్య సమస్య తెలుసుకొని వెంటనే స్పందించి ఆపరేషన్ ఆర్థిక సాయం అందజేసిన ఉప్పల వెంకటేష్‌కు అంజనేయులుగౌడ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ జడ్పిటీసీ పద్మ నర్సింహ్మా ముదిరాజ్, బిఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాములు, శ్రీను, నరేష్‌గౌడ్, వెంకటయ్య, శ్రీను, లక్ష్మయ్య, మహేష్, యాదయ్య, తదితరులు పాల్గోన్నారు.

## క్రిస్మస్ వేడుకలో పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ లో గల సెయింట్ పౌల్స్ యునైటెడ్ చర్చి లో క్రిస్టమస్ పర్వదిన సందర్భంగా జరిగిన క్రిస్టమస్ వేడుకలలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ , క్రైస్తవ సోదర సోదరీమణుల సమక్షం లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి తదనంతరం పాస్టర్ల తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శాంతి, నీతి, ప్రేమ, దయ కరుణ లతో ప్రపంచానికి కొత్త మార్గం నిర్దేశించిన క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ పర్వదినం ను పురస్కరిం చుకుని క్రైస్తవ సోదర సోదరీమణులందరికి క్రిస్మస్ పండుగ శు భాకాంక్షలు తెలియచేస్తున్నాను అని అన్నారు. అదేవిదంగా పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ,చాలా పవిత్రమైన పండుగ అని .పండుగ ను చక్కటి వాతావరణం లో శాంతి యుతంగా కుటుంబ సభ్యుల మధ్య ఆనందాయ కంగా ,సంతోషకరంగా జరుపుకో వాలని అన్నారు. అదేవిదంగా క్రిస్మస్ పండుగ ను ఘనంగా నిర్వహించుకోవడానికి చర్చిల వద్ద అన్ని రకాల వసతులు కలిపించాలని ,ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అన్ని మతాల వారి పండగలకు ప్రధాన్య తనిస్తూ సోదరభావంతో ఐక్యమత్యానికి ప్రతీకగా ముందుకు వెళ్తున్నారని తెలియచేసారు.ఈ కార్యక్ర మంలో నాయకులు సంజయ్ రావు, నాయినేనీ చంద్ర కాంత్ రావు, శ్రీధర్ రెడ్డి, నరేష్, కాశినాథ్ యాదవ్, మాయ రాజయ్య, బలరాజ్, స్కైలాబ్, మన్యం, శ్రీ జ్యోతి, పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

### కోడ్ ముగిసినా.. ముసుగు తొలగలే



నోములలో ముసుగు వేసి ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం

పంచాయతీ ఎన్నికల సందర్భంగా మండలంలోని నోముల గ్రామంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి ముసుగు వేశారు. మూడు విడతల్లో నిర్వహించిన పంచాయతీ ఎన్నికలు మగియడంతో ప్రభుత్వం వారం రోజుల క్రితమే ఎన్నికల కోడ్ ఎత్తివేసినట్లు ప్రకటించినా.. నేటికి నోముల గ్రామంలో ప్రధాన రహదారి ముందు ఉన్న రాజీవ్ గాందీ విగ్రహానికి ముసుగు తొలగించకపోవడంతో ఆయన అభిమానులు, కాంగ్రెస్ నాయకులు అధికారుల తీరుపై తప్పు పడుతున్నారు. – సూర్య మేజర్ న్యూస్, మంచాల

## టిజిఓస్ ఫోరమ్ జాయింట్ సెక్రెటరి బద్యానాథ్ చౌహాన్‌కు ఘనసత్కారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 25): ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్ తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ గెజిటెడ్ ఆఫీసర్ల ఫోరమ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన నేపధ్యంలో గురువారం కడ్తాల్ మండలం మైసిగండి సర్పంచ్ జఠావత్ ప్రేమజవహర్‌లాల్ నాయక్ ఆధ్వర్యంలో సి.ఐ బద్యానాథ్ చౌహాన్‌కు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా టిజిఓస్ ఫోరమ్ జాయింట్ సెక్రెటరిగా అధికారులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవచూపి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. సి.ఐ బద్యానాథ్ చౌహాన్‌ను సత్కరించినవారిలో తులసిరామ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## అదుపుతప్పి ఆటో బోల్తా

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 25) ః చేవెళ్ల మండల కేంద్రంలోని హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారిపై ఆటో అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుంది. కుమ్మెర గ్రామానికి చెందిన పాష గురువారం ఉదయం మండల కేంద్రంలోని ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి స్టేడియం వద్ద ఆటోను మలుపుతుండగా అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న గుంతలో పడింది. ఆటో నడిపిస్తున్న వ్యక్తికి తీవ్రగాయాలైన్నట్లు సమాచారం. స్థానికులు చూసి వెంటనే అతడిని సమీపంలోని పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

# పేర్లు వేరైనా కొలిచే పేరు దేవుడే

సనత్ నగర్,మేజర్ న్యూస్:కులాలు.. మతాలు వేరైనా ప్రజలంతా కొలిచే పేరు మాత్రం దేవుడిదేనని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.సనత్ నగర్ డివిజనులోని మెథడిస్ట్ చర్చిలో గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఆయన హాజరయ్యారు.క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డిసెంబర్ నెల క్రిస్మస్ వేడుకల సందడి నెలకొంటుందన్నారు.చిన్నా,పెద్ద అంతా చర్చికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారన్నారు.క్రీస్తు బోధనలను తెలుసుకుంటూ వాటిని ఆచరించే ప్రయత్నం చేస్తారన్నారు .కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మతసామరస్యాన్ని కాపాడామన్నారు.నియోజకవర్గం పరిధిలో చర్చిలను అభివృద్ధి చేశామన్నారు.బన్సీలాల్ పేట డివిజనులోని బోయిగూడ గ్రేవ్ యార్డ్ ను రూ.3.50 కోట్ల నిధుల వ్యయంతో అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు.అంతేకాకుండా ప్రతి ఏడాది నిర్వహించే ఆల్ సోల్స్ డే కు కావాల్సిన ఏర్పాట్లను తాను వ్యక్తిగతంగా చేస్తున్నానని పేర్కొన్నారు.అనంతరం చర్చి పాదర్ లు, కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ అశోక్,జోయల్, శామ్యూల్,సత్యానంద్,ప్రదీప్,సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి,నాయకులు హరిసింగ్,చర్చి సభ్యులు ప్రశాంత్,దయాకర్,రాజగోపాల్ తదితరులున్నారు.

# బాలాపూర్ యూనివర్సల్ బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## ప్రపంచవ్యాప్తంగా ఏసుక్రీస్తు ప్రభువు 2025వ జన్మదిన వేడుకలు...



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25):బాలాపూర్‌లోని యూనివర్సల్ బాప్టిస్ట్ చర్చిలో భక్తిశ్రద్ధలతో, ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని చర్చిని సుందరంగా అలంకరించగా, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా చర్చి పాస్టర్ బి. రాంబాబు బైబిల్ వాక్యాల ఆధారంగా ప్రసంగిస్తూ, మానవాళి పాప విమోచన, మోక్ష మార్గ ప్రాప్తి కోసం ఏసుక్రీస్తు ప్రభువు పశువుల పాకలో మానవ అవతారంగా ఈభూలోకానికి అవతరించారని తెలిపారు. ఇశ్రాయేలు దేశంలోని బెత్లెహేం పట్టణంలో కన్య మరియ తల్లి గర్భంలో జన్మించిన యేసుక్రీస్తు జననం ప్రపంచ చరిత్రలోనే అత్యంత మహోన్నతమైన ఘట్టమని అన్నారు. నేటికీ ఆయన బోధనలు మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

**క్రిస్మస్ విశ్వ మానవత్వానికి ప్రతీక: జెరూసలేం మత్తయ్య**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరూసలేం మత్తయ్య మాట్లాడుతూ... విశ్వ చరిత్రలో ఏసుక్రీస్తు జననం ఒక మలుపు. ఆయన జన్మతోనే కాలగణన క్రీస్తుపూర్వము, క్రీస్తు శకం'గా విభజించబడిందిని అన్నారు. ఇది ఆయన ఆధ్యాత్మిక మహత్తుకు, చారిత్రక ప్రాముఖ్యతకు నిదర్శనం అని తెలిపారు. ప్రేమ, క్షమ, త్యాగం, శాంతి అనే విలువలను ప్రపంచానికి బోధించిన మహానీయుడు ఏసుక్రీస్తు అని, అందుకే క్రిస్మస్‌ను కులమతాలకతీతంగా ప్రపంచ ప్రజలంతా ఆనందంగా జరుపుకుంటారని తెలిపారు.

**భక్తిశ్రద్ధలతో పాల్గొన్న విశ్వాసులు**

ఈ క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్లు ఆర్. మత్తయ్య, డి. ప్రకాష్, ఎమ్. దిలీప్, ఎన్. రవి, ఎస్. తిమ్మప్పతో పాటు యూనివర్సల్ బాప్టిస్ట్ చర్చి కమిటీ సభ్యులు, విశ్వాసులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శాంతి, సౌభ్రాతృత్వం, మానవత్వం సందేశాన్ని అందరికీ చాటుతూ ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ముగిశాయి.

# గుర్రం గూడలో మాజీ ప్రధాని, శత జయంతి వేడుకలు

**భారత రాజకీయాలకు దిక్సూచి అటల్ బిహారీ వాజ్‌పేయి**




బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25): బడంగ్ పేట సర్కిల్ గుర్రంగూడలో మాజీ ప్రధాని, అటల్ బీహార్ వాజ్పేయి శత జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.భారతదేశపు గొప్ప నాయకుడు, మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని మహానేత చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏడో డివిజన్ మాజీ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..1924 డిసెంబర్ 25న జన్మించిన అటల్ బిహారీ వాజ్‌పేయి భారత రాజకీయాల్లో దూరదృష్టి కలిగిన నాయకుడిగా, గొప్ప వక్తగా, కవి హృదయంతో దేశానికి సేవలందించిన మహానేతగా చరిత్రలో నిలిచిపోయారని ఆయన కొనియాడారు.వాజ్‌పేయి సేవలను స్మరించుకుంటూ, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దేశ అభివృద్ధి, శాంతి స్థాపన, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో ఆయన చేసిన కృషి తరతరాలకు మార్గదర్శకమని తెలిపారు. విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ.. అటల్ బిహారీ వాజ్‌పేయి రాజకీయాలను విలువలతో మిళితం చేసిన అరుదైన నాయకుడని పేర్కొన్నారు. సువర్ణ చతుర్భుజి రహదారి ప్రాజెక్ట్ వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో దేశ మౌలిక వసతుల అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని, అంతర్జాతీయంగా భారత గౌరవాన్ని పెంచిన అణు పరీక్షలు ఆయన దృఢ సంకల్పానికి నిదర్శనమని తెలిపారు. శాంతియుత విదేశాంగ విధానం, సమన్వయ రాజకీయాలే ఆయన పాలనకు ముద్రలని అన్నారు.నాయకులు, కార్యకర్తల విస్తృత పాల్గొనడం.ఈ కార్యక్రమంలో గుర్రంగూడ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి , దడిగ శంకర్ , బీజేపీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, జక్కిడి సురేందర్ రెడ్డి, పగిడోజు ప్రవీణ్ చారి, జనార్దన్ రెడ్డి, ఆంజనేయులు, కొండ శ్యామ్ సుందర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డితో పాటు బీజేపీ యువమోర్చా (బీజేవైఎం) నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన చూపిన మార్గంలో నడవడమే నిజమైన యువతరానికి మార్పుని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మోకిలా తండాలో ఉద్రిక్తత

- గ్రామపంచాయతీ వెనుక గల స్థలం విషయంలో గొడవ
- ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశారని ఆరోపణ
- తమ స్థలంలో కావాలని కూల్చివేతలు చేస్తున్నారని మరో వర్గం ఆరోపణ
- పోలీసుల ముందే ఇరు వర్గాల ఘర్షణ
- భారీగా పోలీసుల మోహరింపు







శంకరపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 25) మోకిలా తండాలో గురువారం రోజున సాయంత్రం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మోకిలతాండ గ్రామపంచాయతీ కార్యాలయం వెనుక గల స్థలం విషయంలో ఘర్షణ ఏర్పడింది. గ్రామపంచాయతీ వెనుక భాగంలో గల ఓ స్థలంలో ఓ వ్యక్తి కొనుక్కొని చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించి ఓ గది నిర్మాణం చేపట్టగా, గ్రామపంచాయతీ వెనుక భాగంలో గల స్థలం ప్రభుత్వ స్థలమని, దానిని ఒకరు కబ్జా చేశారని ఆరోపిస్తూ కొంతమంది గ్రామస్తులు, యువకులు గురువారం సాయంత్రం జెసిబి తో ఆ కట్టడానికి కూల్చివేస్తుండగా ఆ స్థలానికి చెందిన వ్యక్తులు ఆ కూల్చివేతను ఆపడానికి ప్రయత్నించారు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఈ విషయం పోలీసులకు సమాచారం అందడంతో అక్కడికి మోకిలా, శంకర్పల్లి సిఐలు వీరబాబు, శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బందితో హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసుల ముందే ఇరు వర్గాలు గొడవకు దిగడంతో ఇరు వర్గాలను పోలీసులు సముదాయించారు. ఎంతకు వినకపోవడంతో పోలీసులు అక్కడినుండి వారిని చెదరగొట్టారు. ఏ సి పి రమణ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని, అక్కడ ఇరు వర్గాలతో మాట్లాడి, స్థలం పంచాయతీ విషయం గ్రామ పెద్దలు, ఉన్నతాధికారులు సమక్షంలో తేల్చుకోవాలని, ఎవరు గొడవలు సృష్టించవద్దని వారికి తెలిపారు. చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకున్న, వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. అక్కడినుండి ఇరు వర్గాలను చదరగొట్టి, భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. అక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా భారీ భద్రత కట్టుదిట్టం చేశారు. మరో వర్గం మాట్లాడుతూ ఈ స్థలం ఈ స్థలాన్ని కొనుగోలు చేశామని, దీనికి అన్ని అనుమతులు ఉన్నాయని తెలిపారు. కొందరు కావాలని తమ స్థలంలో కూల్చివేతలు చేశారని ఆరోపించారు. ఇరు వర్గాలు మోకిలా పోలీస్ స్టేషన్లో సీఐను కలిసి ఫిర్యాదు చేశారు.

# అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలు దేశాభివృద్ధికి మార్గదర్శకం: బొక్క నర్సింహారెడ్డి




బాలాపూర్, మేజర్ న్యూస్(డిసెంబర్ 25): దేశానికి బలమైన పునాదులు వేసిన మహానేత అటల్ బీహార్ వాజ్పేయి అని మాజీ జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి అన్నారు.మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా మీర్‌పేట్ సర్కిల్ బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో మీర్ పేట్ చౌరస్తాలో ఘనంగా చతు జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి హాజరై, వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశానికి బలమైన పునాదులు వేసిన మహానేత బొక్క నర్సింహారెడ్డి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా భారతీయ జనతా పార్టీ మీర్ పేట్ శాఖ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వాజ్‌పేయి దేశ ప్రధానిగా ఉన్న కాలంలో భారతదేశ అభివృద్ధికి అనేక సంస్కరణలు, పథకాలను ప్రవేశపెట్టి దేశానికి బలమైన పునాదులు వేశారని అన్నారు.గ్రామీణ సడక్ యోజన, ఆపరేషన్ బ్లాక్ బోర్డ్, పనికి ఆహార పథకం, టెలిఫోన్ విప్లవం, స్వర్ణ చతుర్భుజి హైవే ప్రోగ్రాం, ప్రతి కుటుంబానికి గ్యాస్ సిలిండర్ కనెక్షన్, పోఖ్రాన్ అణు పరీక్షలు వంటి చారిత్రాత్మక నిర్ణయాల ద్వారా దేశ గౌరవాన్ని ప్రపంచ స్థాయిలో పెంచిన మహానేత వాజ్‌పేయిని కొనియాడారు. గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో పథకాలు తీసుకువచ్చి పేదరిక నిర్మూలనకు కృషి చేశారని తెలిపారు.అటల్ బిహారీ వాజ్‌పేయి ఆశయాలు, సిద్ధాంతాలను నేటి ప్రధాని నరేంద్ర మోడీ ఆచరణలోకి తీసుకువెళ్తూ దేశాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి కళ్లెం రాజేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్ , మాజీ కార్పొరేటర్లు, కీసర హరినాథ్ రెడ్డి, జిల్లెల్ల ప్రభాకర్ రెడ్డి, గాజుల మధు, యాదగిరి యాదవ్, బెల్లంకొండ నాగరాజు, విక్కీ సాగర్, దేవేందర్, చిల్లంపల్లి రాజశేఖర్, గోలి శ్రీనివాస్ రెడ్డి, చెన్నారెడ్డి సురేష్, ప్రదీప్, ప్రమోద్, రాఘవేందర్ గౌడ్, భాస్కర్, కోట్ల గోపాల్, సంపట్ల అనిల్‌తో పాటు బీజేపీ రాష్ట్ర, జిల్లా, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలు దేశానికి చిరస్మరణీయం: అందెల శ్రీరాములు

**సమన్వయ రాజకీయాలే వాజ్పేయి ప్రత్యేకత**




బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25):భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి ఉత్సవాలు మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్‌పేట్ డివిజన్, నాదర్‌గుల్ గ్రామంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. మాజీ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు.దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహానేత అని శ్రీరాములు కొనియాడారు.అటల్ బిహారీ వాజ్‌పేయి భారత రాజకీయాల్లో అపూర్వమైన నాయకుడు. కవి హృదయంతో రాజకీయాల్లోకి వచ్చి, విలువలతో కూడిన పాలనను దేశానికి అందించిన మహానేత ఆయన అని అన్నారు. అణు పరీక్షల ద్వారా భారతదేశానికి ప్రపంచస్థాయిలో గౌరవం తీసుకువచ్చిన ఘనత వాజ్‌పేయి దేనని, అలాగే సువర్ణ చతుర్భుజి రహదారి ప్రాజెక్ట్, దేశ మౌలిక వసతుల అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని తెలిపారు.సర్వధర్మ,సమభావం, సమన్వయ రాజకీయాలు, నైతిక విలువలతో కూడిన పాలన వాజ్‌పేయి ప్రత్యేకత, చూపిన మార్గం దేశానికి శ్రేయస్కరమని తెలిపారు. ప్రస్తుత తరం నాయకులు వాజ్‌పేయి ఆదర్శాలను అనుసరించి ప్రజాసేవలో ముందుకు సాగాలి" అని శ్రీరాములు యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలను స్మరించుకున్నారు. దేశం కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల మాజీ కార్పొరేటర్లు, సెక్టర్ 1 సెక్టార్ 2 అధ్యక్షులు, పలువురు కార్యకర్తలు బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.